



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE


సంపుటి : 8 సంచిక : 178 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 9 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## ట్రంప్ తో లొల్లి.. జెలెన్ స్కీ హీరో అయిపోయాడే!



వాషింగ్టన్ : కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలి.. పెట్టుకుంటే అగ్రరాజ్యపు అధిపతితోనే పెట్టుకోవాలి. ఇప్పుడు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అదే చేశాడు. అతడు చేసింది కరెక్ట్ నా? రాంగ్ నా? అన్నది పక్కనపెట్టి ఏకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోనే ఏకంగా వైట్ హౌస్ లో గొడవ పెట్టుకొని పాపులర్ అయిపోయాడు. ఇతడి ధైర్య సాహసానికి ప్రపంచమే ఆశ్చర్యపోగా.. ఇప్పుడు ఉక్రెయిన్ ప్రజల్లో మిగతా 2

## మహిళలు మర్డర్ చేసిన శిక్ష ఉండకూడదు



### రాష్ట్రపతికి ఎస్పీ నేత విన్నపం

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ (గ్రూప్) మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి ఖడ్సే, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖ ఇప్పుడు దేశంలో సంచలనమైంది. మహిళలు హత్య చేసినా కూడా శిక్షలు పడకుండా మినహాయింపులు ఇవ్వాలని ఏకంగా రాష్ట్రపతికి లేఖ రాసిన మిగతా 2

## కాంగ్రెస్ ఖేల్ ఖతం.. కేసీఆర్‌లో ఆ భయం పోయినట్లేనా?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** వేసవి ఎండలతోపాటు తెలంగాణ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎమ్మెల్సీ పోరు ముగిసి స్థానిక ఎన్నిక లకు రంగం సిద్ధమవుతున్న వేళ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 15 నెలలుగా రాజకీయ అజ్ఞాతంలో గడుపుతున్న ఆయన ఇక కార్యక్షేత్రంలోకి దిగనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ఖేల్ ఖతమైందని.. ఇక అధికార పార్టీపై సమరశంఖం మిగతా 2

## ఏపీకి 'చంద్రబాబే' ఒక బ్రాండ్

### కాన్ క్లేవ్‌లో నారా లోకేష్ సంచలన కామెంట్స్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్డీటీవీ ఢిల్లీలో నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో నారా లోకేష్ సంచలన కామెంట్స్ చేశారు. జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ సంధించిన ఓ ఊహించని ప్రశ్నకు అదిరిపోయే సమాధానం ఇచ్చాడు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తాజాగా నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల్లో జోష్ ను నింపాయి. "కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే, ఏపీకి మిగతా 2

## మార్చి 14న ఛలో పిఠాపురం




**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్**

అవును. పిఠాపురం దద్దరిల్లుతుంది అని జనసైనికులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. పిఠాపురం ఈ రోజు ఏపీలో టాప్ ప్రయారిటీ లో ఉన్న ప్రాంతంగా ఉంది అంటే అక్కడ నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కావడమే అంటున్నారు. ఇపుడు మిగతా 2

## అయితే అన్న.. లేకుంటే బాబు !

### ఇదేం రాజకీయం షర్మిలక్కా..!




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలిగా ఉన్న షర్మిల.. నోటికొచ్చింది మాట్లాడేయడం.. చేతికి వచ్చింది రాసేయడం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. అయితే.. అన్న.. లేకపోతే బాబు.. ఇదే రాజకీయం అంటూ ఎద్దేవా చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు అన్నపై విరుచుకు పడి.. సొంత పార్టీ ప్రయోజనాలను కూడా తుంగలోతొక్కారన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి సొంతగా పార్టీని నడిపించేందుకు ఆమెకు పగ్గాలు మిగతా 2

## జిల్లాలో రూ. 9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం



3



## మార్కాపురానికి బాబు భరోసా

- వెలిగొండను పూర్తిచేస్తాం..
- గోదావరి జలాలూ ఇస్తాం
- మార్కాపురంను జిల్లా చేస్తున్నా
- ఉపన్యాసం కన్నా మహిళలకు శిక్షణకే ప్రాధాన్యమిచ్చిన చంద్రబాబు
- కేడర్‌లో భరోసా కల్పించేలా ప్రసంగం
- పనితీరు మెరుగుపడాలంటూ ఎమ్మెల్యే కందులకు చురకలు

మార్కాపురంలో ఐదున్నర గంటలపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. మహిళా సదస్సులో తాను నవ్వుతూ.. మహిళలను నవ్విస్తూ ఉత్తేజంగా మాట్లాడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇటు మహిళా సదస్సులోనూ, అటు పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ వెలిగొండను తానే పూర్తిచేస్తానని పునరుద్ఘాటించారు. ఆ ప్రాజెక్టు నిర్మాణ వ్యవహారానికి సంబంధించిన అనేక అంశాలను ప్రస్తావించారు. మార్కాపురం జిల్లాను చేస్తున్నానని నిర్దిష్టంగా ప్రకటించారు. కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ వారికి కొన్ని సూచనలు చేశారు. ఎమ్మెల్యే పనితీరును కూడా ప్రధానంగా ప్రస్తావించారు. మొత్తంగా నారాయణరెడ్డి పనితీరు మెరుగుపడాలని చురకవేశారు. అవసరమైనప్పుడు అందరి చిట్టా విప్పుతానని హెచ్చరించారు.

**ఒంగోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యలు, పశ్చిమప్రాంత అభివృద్ధిపై నిర్దిష్టమైన హామీలు ఇవ్వడంతోపాటు కేడర్‌కు భరోసా కల్పిస్తూ.. మహిళలకు ఊకదంపుడు ఉపన్యాసం ఇవ్వకుండా పారి శ్రామిక ఎదుగుదల దిశగా వారిలో ఉత్తేజం నింపుతూ కార్యక్ర మం నిర్వహించ డంలో సీఎం చంద్రబాబు సఫలీకృతుల య్యారు. శనివారం మార్కాపురం వచ్చిన ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనటమే గాక టీడీపీ కేడర్‌తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. డ్వాక్రా, మెప్మా మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే అంశాలపై అనేక సంస్థలతో ప్రభుత్వపరంగా ఒప్పందాలు చేసుకున్నారు. మహిళా సదస్సులో ఒక మహిళా రైతు మిగతా 2

## చెల్లుబోయిన మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

- మహిళ మూర్తులకు గౌరవ సత్కారాలు
- మహిళల భద్రత, సాధికారతకు ప్రభుత్వం కృషి
- ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మహిళల భద్రత, సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) అన్నారు. అంబేద్కర్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మిగతా 2

## ఏపీలో 'పోసాని' లీగల్ టూర్?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

రోజుకో కేసు బయటకొస్తోంది.. ఏపీ వ్యాప్తంగా పోసానిపై నమోదైన కేసులన్నింటిని బయటకు తీస్తున్నారు. ఒక కేసులో బెయిల్ రాగానే మరో కేసులో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చూపించి జైలుకు పంపుతున్నారు. మొదట రాజంపేట తర్వాత మిగతా 2



## జగన్ మాస్ డైలాగ్స్‌తో రచ్చ చేస్తున్నారా ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ తన సహజ ధోరణికి వ్యతిరేకంగా ఈ మధ్య మాస్ ని ఎట్రాక్ట్ చేసేందుకు చూస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా యుగం కాబట్టి తాను అన్న మాటలు వైరల్ అయ్యే విధంగా జగన్ చూసుకుంటున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. మాస్ ని ఫుల్ గా ఆకర్షించేలా జగన్ చూస్తున్నారు అని అంటున్నారు. అదే సమయంలో జగన్ కి సంబంధించిన కంటెంట్ రైటర్ ఏమైనా మారారా అన్న చర్చ కూడా మిగతా 2

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే మానవ వనరులు సద్వినియోగం అయ్యి సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రాజమహేంద్రవరం స్థానిక తిలక్ రోడ్డులోని మిగతా 2

## కార్యాలయం ఆవరణలో రోడ్డు పునరుద్దించాలి

### కలెక్టర్ ప్రశాంతి



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** కోరుకొండ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలోని రోడ్డును పునరుద్దించాలని కలెక్టర్ ప్రశాంత్ తాసిల్దార్ సుస్వాగతానికి తెలిపారు. శుక్రవారం కోరుకొండ తాసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే, పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కార పురోగతి పై నిర్వహించిన సమావేశానికి ఆమె విచ్చేశారు. ప్రతిరోజు తాసిల్దార్ మిగతా 2

## రామచంద్రపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



3

# ఎడిటర్ వాయిస్

## వ్యంగ్యానికి సంకెళ్లు

'వికటన్' వెబ్‌సైట్‌ను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ అన్‌బ్లాక్ చేయాలని మద్రాస్ హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వు వ్యంగ్యానికి కేంద్ర ప్రభుత్వం వేసిన సంకెళ్లను సడలించడమే! ఇది స్వాగతించదగినది. అయితే, వివాదానికి మూలమైన కార్టూన్‌ను తాత్కాలికంగా తొలగించాలని చెప్పడం ద్వారా కేంద్ర నిరంకుశాధికారాల్ని న్యాయస్థానం నిర్ద్వంద్వంగా తోసిపుచ్చకపోవడం ప్రజాస్వామ్య ప్రియులకు, భావ ప్రకటనా స్వేచ్ఛను బలపరిచే వారికీ బాధ కలిగిస్తుంది. అమెరికాలో నివసించడానికి తగు చట్టబద్ధ పత్రాలు లేవన్న కారణంతో వేలాదిమంది భారతీయ సంతతి పౌరులను అక్రమ వలసదారులని ముద్ర వేసి, వారిని ఆ దేశం నుండి వెళ్లగొడుతున్న సంగతి లోకానికి ఎరుకే. అయితే, వారిని కరుడుగట్టిన నేరస్తులు లేదా ఉగ్రవాదుల మాదిరి కాళ్లను గొలుసులతో బంధించి, చేతులకు సంకెళ్లు వేసి మాతృదేశానికి పంపడంతో యావత్ భారతీయులు తల్లడిల్లిపోయారు. అయినా పాలక బిజెపి కి, ప్రధాని మోడీకి ఇది పట్టలేదు. పైపెచ్చు తగిన పత్రాలు లేకుండా మరో దేశంలో నివసించడం నేరమేనంటూ భారతీయ మూలాలున్న పౌరులను కించపరుస్తున్నారు. ఇటీవల కేంద్ర మంత్రి ఖట్టర్ దారుణమైన వ్యాఖ్యలు మరింత బాధాకరం. అక్రమ వలసదారుల పేరిట మన పౌరులను గొలుసులు, బేడీలతో అమృతసర్ విమానాశ్రయానికి తరలించిన సమయంలోనే ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల భేటీ జరిగింది కానీ భారత సంతతి పౌరులకు జరిగిన అవమానాన్ని గురించి ప్రశ్నించడం కాదు సరికదా కనీస ప్రస్తావన కూడా చేయలేదు. ఇటువంటి దుర్మార్గాన్ని ఎండగడుతూ 'వికటన్' వెబ్‌సైట్ ఒక కార్టూన్‌ను ప్రచురించింది. ఇరు దేశాధినేతల భేటీలో ప్రధాని నరేంద్ర మోడీ సంకెళ్లతో పాల్గొన్నట్లు దాంట్లో చిత్రించడం వాస్తవ పరిస్థితిని కళ్లకు కట్టింది. ఒక్క కార్టూన్‌లో ట్రంప్ దుర్మార్గాన్ని, నరేంద్ర మోడీ అచేతనత్వాన్ని, భారతీయుల ఆవేదననూ వ్యక్తం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. భారతీయ ఆత్మను, భారతీయుల ఆవేదననూ ప్రతిబింబించిన ఆ కార్టూన్‌పై ఆగ్రహించిన బిజెపి తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం, సమాచార ప్రసార శాఖ 'వికటన్' వెబ్‌సైట్ మొత్తాన్ని బ్లాక్ చేయడమూ ఆగమేఘాలపై జరిగిపోయాయి. ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లి అరదండాలతో వెనుదిరిగిన వేలాదిమంది భారత యువతీయువకుల గురించి ఏమాత్రం చింతించని కమలం పార్టీ నేతలు ఈ కార్టూన్‌కు అంతలా కలత చెంది, ఆ వెబ్‌సైట్‌ను బ్లాక్ చేయించడం వారి నిరంకుశ పోకడలకు నిలువెత్తు నిదర్శనం. 1975-77 మధ్య దేశంలో సాగిన మీడియా సెన్సార్ కు దీనికి ఏమీ తేడా లేదు కదా! అందుకే నరేంద్ర మోడీ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉందన్న కొందరి వ్యాఖ్యలు ఎంతమాత్రం సత్యదూరం కాదు. జాతీయోద్యమ కాలం నుండి వందేళ్ల చరిత్రగల 'వికటన్' వెబ్‌సైట్‌ను బ్లాక్ చేసిన కేంద్ర మంత్రిత్వశాఖ కనీసం ఆ సమాచారాన్ని పదిహేను రోజులకు కూడా తెలియజేయక పోవడంతో మద్రాస్ హైకోర్టు గడప తొక్కవలసి వచ్చింది. ఈ నేపథ్యంలో జరిగిన విచారణలో ధర్మాసనం 'వికటన్' వెబ్‌సైట్‌ను అన్‌బ్లాక్ చేయాలని ఉత్తర్వులీయడం సానుకూలమైనదే! అయితే, ఆ కార్టూన్‌ను తాత్కాలికంగా తొలగిస్తేనే అన్‌బ్లాక్ చేయాలనడాన్ని ఎవరూ సమర్థించలేని పరిస్థితి. ఏది ఏమైనా మోడీ సర్కారు నిరంకుశ పోకడలపై ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పేరున్న మీడియా ఇలా ప్రచురించడం, నిర్బంధం విధిస్తే దాన్ని ప్రశ్నించడం అభినందనీయం. న్యాయస్థానం పరిమితంగానైనా ఊరటనివ్వడం మంచిదే!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ట్రంప్ తో లొల్లి.. జెలెన్ స్కీ హీరో అయిపోయాడే!

అతడికి మద్దతు పెరగడం విశేషంగా చెప్పొచ్చు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీ మధ్య వైట్‌హౌస్ వేదికగా జరిగిన సమావేశం తీవ్ర వాగ్వాదానికి దారి తీసిన విషయం తెలిసిందే. ట్రంప్ మాట్లాడుతూ జెలెన్‌స్కీ ప్రజల మద్దతు కోల్పోయారని, ఆయన నియంతలాగా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉక్రెయిన్‌లో జెలెన్‌స్కీ ప్రజాదరణపై పలు సంస్థలు అభిప్రాయ సేకరణలు నిర్వహించాయి.

## మహిళలు మర్డర్ చేసిన శిక్ష ఉండకూడదు

ఆమె తీరు చర్చనీయాంశమైంది. ఆమె లేఖలో మహిళలపై జరిగే అఘాయిత్యాల నేపథ్యంలో, ఒక హత్యకు శిక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మహిళలు ఆపద్ధర్మ మనస్తత్వం, అత్యాచార దృక్పథం, అమాయకులను కాపాడలేని చట్ట వ్యవస్థను అంతమొందించాలనుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలపై జరిగే నేరాలు పెరుగుతున్నాయని, ఇటీవల ముంబైలో 12 ఏళ్ల బాలికపై జరిగిన సామూహిక అత్యాచారాన్ని ఉదాహరణగా చూపించారు. "మేము, మహిళలందరి తరఫున ఒకటే డిమాండ్ చేస్తున్నం. ఒక హత్యకు శిక్ష నుంచి మినహాయింపు కోరుతున్నాము. అణచివేత వైఖరి.. రేపిస్ట్ మైండ్ సెట్, చైతన్యం లేని శాంతి భద్రతల పరిస్థితిని స్త్రీలు చంపాలని భావిస్తున్నారు." అని ఖడ్సే లేఖలో పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం..

పూరించడమే బ్యాలెన్స్ అంటూ కేసీఆర్ హెచ్చరించడం బీఆర్ఎస్ కేడర్లో జోష్ తెప్పిస్తోంది. ఎప్పుడెప్పుడా అంటూ తమ అధినేత కోసం ఎదురుచూస్తున్న గులాబీదళం ఒకవైపు.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వస్తేనే తమలో కసిపెరుగుతుందని చూస్తున్న కాంగ్రెస్ మరోవైపు.. రెండు పక్షాలను చిత్తు చేసి తమ ఆధిక్యం ప్రదర్శించాలని బీజేపీ ఇంకోవైపు మోహరించడంతో తెలంగాణ రంగస్థలంలో రాజకీయ క్రీడ రక్తికడుతోంది. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చెబుతోంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిచిన ఆరు నెలల నుంచే బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్ రావు ప్రజాక్షేత్రంలో అలుపులేకుండా తిరుగుతున్నా, ఆ పార్టీకి పెద్దగా మైలేజ్ పెంచలేకపోయారనే వాదన ఉంది. గులాబీ దళపతి కేసీఆర్ బయటకు వస్తేనే పరిస్థితిలో మార్పు వస్తుందని ఆ పార్టీ కేడర్ కూడా అభిప్రాయపడుతోంది. అయితే ఎవరు ఎన్నివిధాలా అభ్యర్థించినా, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ మాత్రం 15 నెలలుగా రాజకీయ అజ్ఞాతంలోనే ఉన్నారు. ఒకటి రెండు సందర్భాల్లో మాత్రమే బయటకు వచ్చిన కేసీఆర్ ఈ 15 నెలలు ఎర్రవల్లిలోని ఆయన సొంత వ్యవసాయ క్షేత్రానికే పరిమితయ్యారు. అయితే కేసీఆర్ ను కలిసేందుకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అక్కడికే వెళుతుండటంతో వ్యవసాయ క్షేత్రమే కేసీఆర్ కార్యక్షేత్రంగా మారిపోయింది. ఆయన ఎర్రవల్లి నుంచే దిశానిర్దేశం చేస్తున్నా.. అధికార పార్టీ బలం ముందు బీఆర్ఎస్ కేడర్ తేలిపోతోంది. మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చేవరకు తాను బయటకు రాకూడదని భావించిన కేసీఆర్ తగిన సమయం కోసం ఎదురుచూడాలని భావించారు. అందుకే కొన్ని రకాల ముఖ్యకార్యక్రమాలకు ఆయన హాజరుకాలేదు. అసెంబ్లీ సమావేశాలను సైతం ఆయన పట్టించుకోలేదని చెబుతున్నారు. ప్రభుత్వంపై పూర్తిగా వ్యతిరేకత రాకముందే తాను బయటకు వస్తే కాంగ్రెస్ అలర్ట్ అయ్యే అవకాశం ఉందని, దీంతో ఆ పార్టీకి మళ్లీ పుంజుకునే అవకాశం ఇచ్చినట్లు అవుతుందని ఆయన ఆలోచించారని అంటున్నారు. ప్రజల నుంచి పూర్తిగా తిరస్కారం ఎదురైన తర్వాత తాను రంగంలోకి దిగితే, కాంగ్రెస్ మళ్లీ లేవలేని విధంగా దెబ్బతీయాలని ఆయన వ్యూహాత్మక మౌనం పాటించినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటమి ఎదురవడంతో తన అంచనాలు నిజమవుతున్నాయని భావిస్తున్న కేసీఆర్.. ఇప్పుడు అజ్ఞాతం వీడాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.

## ఒక బ్రాండ్

చంద్రబాబు గారు ఉన్నారు" అని లోకేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రానికి ఓ గొప్ప అవకాశమని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్, తన తండ్రి చంద్రబాబు నాయుడి పరిపాలనను సమర్థిస్తూ, రాష్ట్రాభివృద్ధికి ఆయనే తగిన నాయకుడని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు హయాంలో రాష్ట్రం టెక్నాలజీ, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో విశేష పురోగతి సాధించిందని ఆయన గుర్తుచేశారు.

**అభివృద్ధి దిశగా చంద్రబాబు ఆలోచనలు :** నారా లోకేష్ మాట్లాడుతూ.. " చంద్రబాబు అనుభవం, దూరదృష్టి రాష్ట్ర భవిష్యత్తుకు కీలకం. ప్రత్యేకంగా అమరావతి రాజధాని ప్రాజెక్టు, ఐటీ రంగంలో విజయాలు, విదేశీ పెట్టుబడులు ఆకర్షణ వంటి అంశాల్లో చంద్రబాబు చొరవతో రాష్ట్రానికి ఎంతో లాభం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మందకొడిగా సాగుతోందన్న విమర్శలు వస్తున్న తరుణంలో, చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని లోకేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. నారా లోకేష్ వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఉత్సాహాన్నిస్తూ, భవిష్యత్తులో పార్టీ ప్రాధాన్యతను నొక్కిచెప్పేలా ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ తిరిగి అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## మార్చి 14న ఛలో పిఠాపురం

పవన్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన ఈ హోదాలో తొమ్మిది నెలల తన పాలనను పూర్తి చేసుకున్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పర్యావరణం అటవీ శాఖను చూస్తూ అందులో సంచలన నిర్ణయాలను తీసుకునే మినిస్టర్ గా పవర్ కి ఎంతో పేరు వచ్చింది. ఈ నేపథ్యంలో జనసేన 12వ ఆవిర్భావ సభ పిఠాపురంలో జరగబోతోంది. జనసేన అధికారంలో లేకుండా 11 ఆవిర్భావ సభలు జరిగాయి. దానిని అభిమానంతో జనసైనికులు అంతా కలసి ఎంతో ఘనంగా చేశారు. అలా చేసిన నాటి జనసేన సభలకే ఏకంగా ఆరేడు లక్షల మందికి తక్కువ కాకుండా జనాలు వచ్చారు. గత ఏడాది మచిలీపట్నంలో జరిగిన సభకు ఏడు లక్షల దాకా వచ్చారని అంచనా. దాని కంటే ముందు ఇప్పటం సభకు కూడా లక్షలాది మంది వచ్చి జనసేనని సూపర్ హిట్ చేశారు. ఇపుడు పిఠాపురంలో ఆవిర్భావ సభ జరుగుతోంది. ఎలా జరుగుతోంది అంటే జనసైనికులు చెబుతున్న ఒకే ఒక మాట దద్దరిల్లి పోయేలా అని. ఒకేసారి 150 మంది దాకా ఆహూతులు కూర్చునే విధంగా ఈ వేదిక ఉంటుంది అని అంటున్నారు. ఈ వేదిక మీద నుంచి పవన్ అందరికీ కనిపిస్తారు అని ఆయనకు కూడా అందరూ కనిపిస్తారు అని అంటున్నారు.. ఈ సభలో పవన్ ప్రసంగం ప్రధాన ఆకర్షణ అన్నది తెలిసిందే. అంతే కాదు ఆయన సంచలన ప్రకటనలు చేస్తారు అని అంటున్నారు. అదే విధంగా చాలా మంది పెద్ద నాయకులు జనసేనలో అదే రోజున చేరబోతున్నారుట. మొత్తానికి చూస్తే పిఠాపురంలో ఈ సభను నిర్వహించడం మాకు ఆనందం అని అక్కడ జనాలు చెబుతూంటే పవన్ తనపైన ప్రేమతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు చెబుతూ ఈ సభని నిర్వహిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు 21 సీట్లకు పోటీ చేస్తే 21 గెలిచి వంద శాతం స్ట్రైక్ రేటుని సాధించినందుకు జనసేన విజోత్సవాలుగా కూడా వీటిని నిర్వహిస్తున్నారు. మొత్తానికి మార్చి 14 పిఠాపురం దద్దరిల్లుతుంది అన్నది డ్యాం ష్యూర్ అని సైనికులు చెబుతున్నారు.

## అయితే అన్న.. లేకుంటే బాబు !

ఇస్తే.. ఆ పని మానేసి వ్యక్తిగత అజెండాతో ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు కూటమి సర్కారుపై విమర్శలు చేస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పుకాదు. కానీ, వాస్తవాలు.. విషయాలు తెలుసుకుని చేసే విమర్శలకు వాల్యూ ఉంటుంది. లేకపోతే.. రాజకీయాల్లో కలుపు మొక్కలుగా మిగిలిపోతారన్న వాదన ఉండనే ఉంది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేసిన ప్రకటనపై వ్యంగ్యాస్త్రాలు విసురుతూ.. షర్మిల చేసిన ట్వీట్ విమర్శలకు దారి తీసింది.

## ఘనంగా మహిళా దినోత్సవం

చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో శనివారం స్థానిక 13వ డివిజన్, తాడితోట అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రైమెరీ హెల్త్ సెంటర్ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మలు హాజరయ్యారు. ఆదిరెడ్డి వీరరాఘవమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని, అటువంట స్త్రీలను ఏ సమాజం అయితే గౌరవిస్తుందో ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. స్త్రీల విశిష్టత, సాధికారత కోసం మాట్లాడటం కాదని, దానిని ఆచరణలో పెట్టాలని అప్పుడే సమాజంలో పరిస్థితులు సానుకూలంగా ఉంటాయన్నారు. గత ఐదేళ్ళ వైసిపి పాలనలో స్త్రీలకు రక్షణ లేదని, వారి సాధికారతకు ఎటువంటి ప్రోత్సాహం లభించలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల సాధికారతకు అడుగులు వేస్తున్నామన్నారు. మహిళలను పొదుపు సంఘాలవైపు నడిపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. మహిళలకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహం కారణంగానే రూ.10వేలు. రూ.20వేలు రుణాలు తీసుకునే మహిళలు నేడు రూ.20లక్షల వరకు రుణాలు తీసుకుంటూ వ్యాపారవేత్తలుగా, పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. చెల్లుబోయిన మూర్తికి ఏద్కైతే బాధ్యతలు అప్పగించామో వాటిని అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని, అర్బన్ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా నిత్యం అర్బన్ హెల్త్ సెంటర్‌లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇక్కడ ఉచిత నేత్ర వైద్యం ఏర్పాటుచేసి, వార్డులోని ప్రజలకు కంటి సంబంధమైన వ్యాధులకు చికిత్సను అందించడం అభినందనీయమన్నారు. వార్డు ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని, మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించి వార్డులోని శానిటరీ మహిళా సిబ్బంది, ఎఎన్ఎంఎల్, ఆశావర్కర్‌లు, అర్బన్ హెల్త్ సెంటర్ మహిళా సిబ్బందిని సత్కరించడం అభినందనీయమన్నారు. ఆదిరెడ్డి వీరరాఘవమ్మ మాట్లాడుతూ పురుషులతో సమానంగా పనిచేసే మహిళలకు సమాన వేతనం కోసం అమెరికాలో జరిగిన పోరాటం ఫలితంగా మహిళలకు సమాన హక్కులు ఇవ్వబడ్డాయన్నారు. ఆ పోరాటానికి గుర్తంపుగా యునిస్కో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆశయాలకు అనుగుణంగా వార్డులో తనకు అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తిస్తున్నామన్నారు. 13,14 డివిజన్లలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా అర్బన్ హెల్త్ సెంటర్‌లో సేవలను మెరుగుపరుస్తుమన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ మహిళా సిబ్బంది, ఎఎన్ఎంఎలు, ఆశావర్కర్‌లు, అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ మేయర్ వీరరాఘవమ్మ, డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ కె వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారిణి డాక్టర్ వినూత్నల చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నేత్ర వైద్య శిబిరాన్ని వీరరాఘవమ్మ ప్రారంభించారు. అనేక మందికి ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ భావన వైద్య సేవలు అందించారు. ఇదేరోజు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి పుట్టినరోజు కావడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆయనతో పుట్టినరోజు కేక్‌ను కట్‌చేయించి తినిపించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ పృధ్వీతేజ, అల్‌షమీ గ్రూపు ఛైర్మన్ మహ్మద్ అబ్దుల్లా, మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగు కుమారి, ఈతలపాటి రవిబాబు, బొర్రా చిన్ని, బంగారు నాగేశ్వరరావు, రాయి అప్పన్న, బొట్ల సూర్యారావు, నగరబోయిన రామకృష్ణ, కర్ణం లక్ష్మి నాయుడు, లావణ్య, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 'పోసాని' లీగల్ టూర్?

నరసరావుపేట.. ఇప్పుడు విజయవాడ.. క్యూలో ఇంకా చాలా ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి.. దీన్ని బట్టి పోసాని ఇప్పుడు ఏపీలో 'లీగల్ టూర్' చేస్తున్నారని ఏపీలో అందరూ మాట్లాడుకుంటున్నారు. ఇదే ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది.. బెయిల్ పై బయటకు రాకుండా కేసుల పేరుతో తిప్పుతున్నారని అంటున్నారు. ఇదే విషయాన్ని పోసాని కూడా జడ్జికి చెప్పుకున్నారు. 'తనపై అక్రమంగా కేసు పెట్టారని.. ఒకే రకమైన కేసులతో అన్ని ప్రాంతాలకు తిప్పుతున్నారని.. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని' తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

నగర టీడీపి కార్యాలయం వద్ద 19 మందికి సుమారు రూ. 30 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ. కోటి 10 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసినట్టి తెలిపారు. తమ ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇంకా మరో రూ. 85 లక్షల విలువైన 40 ఫైళ్లు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో అందచేస్తామన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు కల్పిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, నాయకులు కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, బొర్రా చిన్ని, మొకమాటి సత్యనారాయణ, కేబుల్ మురళి, చొప్పర్ల భద్రరావు, చింతపల్లి నాని, దుత్తరపు గంగాధర్,విశ్వనాథ రాజు, కవులూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పునరుద్దించాలి

కార్యాలయానికి వెళ్లే ప్రజలు, కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్‌కు వెళ్లే మహిళలు, వృద్ధుల చాలా ఇబ్బందులు పడుతున్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో తాసిల్దార్ కార్యాలయంలోనికి వెళ్తున్న దారితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని విలేకరి ఆమె దృష్టికి తీసుకురాగా, ఆమె వెంటనే స్పందించి రోడ్డును బాగు చేయాలని తాసిల్దార్ సుస్వాగతానికి ఆదేశించారు. కలెక్టర్ స్పందించడం పట్ల పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## రచ్చ చేస్తున్నారా ?

సాగుతోంది. పవన్ ని పట్టుకుని మొట్టమొదటిసారి ఎమ్మెల్యే అయ్యావని అనడం, జీవిత కాలంలో ఇదే మొదటిసారి అని సెటైర్లు పేల్చడంతో అవి జనంలోకి వెళ్ళి బాగానే పేలాయని అంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ 2019లో సొంతంగా పోటీ చేసినా ఓటమి పాలు అయ్యారు. అలా ఒంటరిగా బరిలోకి దిగితే గెలిచే సత్తా లేదని భావించే 2024 ఎన్నికల్లో కూటమి కట్టి పవన్ తన పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. తాను కూడా మొదటిసారి అలా ఎమ్మెల్యే అయ్యారు. ఏపీలో రెండు బలమైన సామాజిక వర్గాలను ఒక చోట చేర్చి కమ్మ కాపు కాంబినేషన్ ని రాజకీయ తెర మీదకు తెచ్చి పవన్ కళ్యాణ్ పూర్తిగా సక్సెస్ అయ్యారు. నిజానికి ఈ కాంబినేషన్ అరుదైనది అని చెప్పాలి. అది వర్కౌట్ అయ్యేలా చేసి జగన్ ని మట్టికరిపించారు కూడా. మరో వైపు చూస్తే జగన్ 2024 ఎన్నికల్లో పవన్ ని గట్టిగానే టార్గెట్ చేశారు. దాని వల్ల పవన్ వెనక ఉన్న బలమైన కాపు సామాజిక వర్గం అంతా వైసీపీకి యాంటీ అయిపోయారు. వారంతా కలసి టీడీపీ కూటమికి ఓట్లు అన్నీ గుద్ది పారేశారు. ఇపుడు చూస్తే వైసీపీ ఓటమి చెంది దాదాపుగా పది నెలలు దగ్గర అవుతోంది. పవన్ విషయంలో జగన్ తన వ్యూహాన్ని మార్చారా అన్నది కూడా కొత్తగా చర్చకు వస్తోంది.

## మార్కాపురానికి బాబు భరోసా

సాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయాలని సీఎంను కోరారు. వెంటనే చంద్రబాబు.. పూర్తికాలేదా! నీళ్లు రావడం లేదా!? మరి మొన్న ఆయన (జగన్) ప్రాజెక్టును జాతికి అంకితం చేశానని ప్రకటించారు కదా! అంటూ వెలిగొండ ప్రాజెక్టు విషయంలో వైసీపీ ప్రభుత్వం ఆడిన డ్రామాను మహిళలతోనే చెప్పించే ప్రయత్నం చేశారు. అనంతరం ఆయన వెలిగొండను తాను పూర్తిచేయటమే గాక నీటి సమస్య ఎదురుకాకుండా గోదావరి జలాలను కూడా ఈ ప్రాజెక్టుకు మళ్లిస్తానని వివరించారు. పోలవరం నుంచి బనకచర్ల రిజర్వాయరుకు నీటి మళ్లింపు కార్యక్రమం చేపడుతున్నందున అక్కడి నుంచి గోదావరి నీటిని కూడా తరలించి వెలిగొండ ప్రాజెక్టు ద్వారా మీ జిల్లాకు అందిస్తామన్నారు. అందుకు అవసరమైన భూసేకరణ పూర్తిచేస్తానని, పెండింగ్‌లో ఉన్ననష్టపరిహారం చెల్లించడంతో పాటు పనులన్నీ పూర్తిచేసి సంతృప్తిగా జలాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత కార్యకర్తల సమావేశంలోనూ ఈ విషయంపై మరోసారి స్పష్టతనిచ్చారు.

**మార్కాపురం కేంద్రంగా జిల్లా చేస్తా :** మహిళా సదస్సులో ఒక విద్యార్థిని మాట్లాడుతూ మార్కాపురం జిల్లా విషయాన్ని ప్రస్తావించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో కేడర్ అడగకుండానే సీఎం చంద్రబాబు జిల్లా విషయాన్ని ప్రస్తావించారు. 'మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తా. అందులో ఎలాంటి భేషజాలు లేవు. ఎన్నికల సమయంలోనే నేను హామీ ఇచ్చా. తప్పకుండా చేస్తా. తద్వారా అన్నిరంగాలలో ఈ కొత్త జిల్లాకు రావాల్సిన సౌకర్యాలన్నీ కల్పిస్తా' అని స్పష్టంగా వెల్లడించారు.

**సదస్సులో నవ్వుతూ.. నవ్విస్తూ :** తొలుత రెండు గంటలపాటు మహిళా సదస్సులో పాల్గొన్న చంద్రబాబు ఊకదంపుడు ఉపన్యాసాలకు పోకుండా వారికి భరోసా కల్పించే విధంగా సదస్సును నిర్వహించారు. ఒకవైపు యాంకర్, మరోవైపు మహిళలు అడిగిన ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానాలిచ్చారు. మధ్యమధ్యలో చలోక్తులతో మహిళలను నవ్వించారు. డ్వాక్రా, మెప్మా మహిళలకు మరింత రుణసౌకర్యం కల్పించి వారు తయారుచేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా వాటి ప్రతినిధుల ద్వారా ఆయా అంశాలపై మహిళలకు సమాచారాన్ని ఇప్పించారు. తొలుత రమారమి గంటసేపు స్టాల్స్‌ను సందర్శించి ఆయా కంపెనీలతో ఒప్పందాలు చేసుకునే కార్యక్రమాలు నిర్వహించిన ఆయన ఆ వెంటనే రెండుగంటల పాటు సదస్సులో పాల్గొన్నారు. మహిళలు కొన్ని ప్రశ్నలు సూటిగా వేసినా.. జీతాలు పెంచాలంటూ వెలుగు ఉద్యోగినులు, ఆరోగ్యశాఖ ఉద్యోగులు అర్జీలు ఇచ్చినా వినమ్రతతో సమాధానం చెప్పడం విశేషం.

**పదవుల విషయంలో కేడర్‌కు స్పష్టత :**

పార్టీ కార్యకర్తల సమావేశంలో గంటసేపు పాల్గొన్న చంద్రబాబు.. కేడర్‌కు పూర్తిస్థాయిలో భరోసా కల్పించారు. పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో చేస్తున్న మార్పులను వివరిస్తూ టీడీపీ కోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పోస్టులు అన్న సంకేతాలు ఇచ్చేశారు. ఎమ్మెల్యేలు చెప్పారని కార్యకర్తలను పక్కనపెట్టే ప్రశ్నే లేదని సూటిగా స్పష్టం చేశారు. రానున్న మూడు నెలల్లో వాట్సాప్ యాప్ ద్వారా కేడర్‌తో అప్పటికప్పుడు ముచ్చటిస్తానని చెప్పడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ, నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కార్యకర్తలకు అన్యాయం జరగదన్న స్పష్టత ఇవ్వగలిగారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పదవులు పొందినవారు ఎవరైనా పనిలో విఫలమైతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**కందుల పనితీరు మెరుగుపడాలి :** కార్యకర్తల సమావేశంలో మార్కా పురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి పనితీరు మెరుగుపడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కొన్ని అంశాలలో బాగోలేదు, కొన్ని అంశాలలో బాగుంది అంటూ తదనుగుణ వివరాలను కార్యకర్తలకు వెల్లడించారు. ఒక్క నారాయణరెడ్డి గురించే కాదు.. అందరు ఎమ్మె ల్యేల గురించి చెబుతున్నానంటూ కొన్ని అంశాలను ఆయన ప్రస్తావించారు. చివర్లో మార్కాపురం విషయా నికొస్తే అంటూ 'గత ఎన్నికల్లో 7.2శాతం మెజారిటీతో గెలిచాం.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...






## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- పోస్ట్ ఆఫీస్ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళా సాధికారతే సమాజ ప్రగతి అని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మండపేట పోస్ట్ మాస్టర్ ఎం వీ సుబ్బారెడ్డి అన్నారు. మండపేట పోస్ట్ ఆఫీస్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పోస్టల్ అసిస్టెంట్ లు కె.వి నారాయణరావు (బాబీ), కొండపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి చోట మహిళల సహకారం తప్పనిసరి అన్నారు. వారి అభ్యున్నతి తోనే దేశ ప్రగతి సాధిస్తుందన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులను, మహిళా ఖాతాదారులను పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు జి వెంకటరావు, సిహెచ్ శ్రీనివాసు, ఎం మధుసూదన్ ప్రవీణ్ యాదవ్, ఎండి షరీఫ్, ఎం అనూష, ఎస్ దుర్గాదేవి, కే అనూష, పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**- కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని మనందరం స్మరించుకోవాలి**
**- గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం యెంట్రూకొన గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి నాగ వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని,స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని తెలిపారు. మనల్ని కంటి పాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత గా, తల్లిగా లాలిస్తూ చెల్లిగా తోడుంటూ.. భార్యగా బాగోగులు చూస్తూ.. సేవకురాలిలా పని చేస్తూ.. కుటుంబ భారాన్ని మోస్తూ... సర్వం త్యాగం చేస్తుందని అన్నారు .మహిళ. అంతటి గొప్ప మహిళకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే అని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి స్త్రీ మూర్తికి ప్రత్యేక శుభాకాంక్షలును ఎంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు తెలియజేశారు.

# రామచంద్రపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చే పలువురు మహిళలకు ఘన సన్మానం - మగువా.. మగువా.. నీ సహనానికి జోహార్లు - మహిళాభివృద్ధితోనే సమాజ పురోభివృద్ధి - ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళా లోకం - కార్మికశాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో మహిళల భద్రత,గౌరవం, సాధికారత లక్ష్యంగా, మహిళా అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన కన్నుల పండుగగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నారీ లోకానికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పని చేస్తుందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్లో మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రూ.4,332 కోట్లు కేటాయించారన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తన విధుల్లో భాగంగా అమరావతిలో ఉండటంతో ఫోన్ ద్వారా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మంత్రి సుభాష్ సందేశం విన్న మహిళలు పెద్ద ఎత్తున ఆనందంతో కరతాల ధ్వనులు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలకు మదర్ థెరిసా,ఝాన్సీ లక్ష్మీబాయి,సావిత్రిబాయి పూలే,సరోజినీ నాయుడులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.స్త్రీ లేకుండా సృష్టి లేదని, మహిళలు విద్యతోనే మనుగడ సాధించగలరన్నారు. తెలుగుదేశం పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి,ద్రాక్షరామం సర్పంచ్ అరుణ, పలువురు మహిళా



నాయకులు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగములో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవడం సంతోషకరమన్నారు. కుటుంబ వ్యవస్థను సక్రమంగా నడపగలిగిన సత్తా,ఘనత మహిళకే సాధ్యమన్నారు. మహిళకు ఆస్తి హక్కు కల్పించడం ద్వారా పురుషులతో సమాన హోదా కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. ఏజీపీ కమల కుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ఆవశ్యకతను,మహిళలు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిను, జాతీయస్థాయిలో గ్రహంబెల్ అవార్డు అందుకున్న ఇంజనీరింగ్ విద్యార్థిని దంగేటి శ్రావ్యను,పట్టణంలో వివిధ పెట్రోల్ బంకుల్లో



పనిచేస్తున్న మహిళలు, మహిళ ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ నర్స్ సూర్య కుమారి తదితరులను ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం దుస్సాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను,చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో మహిళలంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. అయ్యప్పనాయుడు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్స్ శ్రీనివాస్, చంద్రకళ,టిడ్ కోసిఎల్ టిసి బిందు,పలువురు మహిళా కౌన్సిలర్లు, కూటమి పార్టీ మహిళా నాయకులు,అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

**స్వయం సహాయక సంఘాలకు రూ.3.80 కోట్ల చెక్కుల పంపిణీ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 26 స్వయం సహాయక సంఘాలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) స్వయం సహాయక సంఘాలకు విడుదల చేసిన రూ.3.82 కోట్ల రూపాయల చెక్కును మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు,చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మంత్రి సుభాష్ తండ్రి సత్యం చేతుల మీదుగా మహిళా సంఘాలకు అందచేశారు.అనంతరం కేకు కోసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో రూ. 9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం

**- శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ**
**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 9.47 కోట్లతో ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. శనివారం కాకినాడ రూరల్ కాపుల వినాయక కళ్యాణ మండపంలో జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలకు టైలరింగ్ పై మూడు నెలలు ఉచిత శిక్షణ కల్పించిన అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో 3,789 మందికి ఈ కార్యక్రమం ద్వారా రూ.9.47 కోట్ల నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకుని ప్రభుత్వం అందించే కుట్టు మిషన్లు ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించుకుంటూ తమ కుటుంబాలను పోషించుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కార్యక్రమంలో బిసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి నెల రోజుల జైలు శిక్ష: ఆలమూరు యస్ఐ



**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** సాధారణ వాహన తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుచున్న ఆలమూరు మండలం చెముడు లంక గ్రామానికి చెందిన మజ్జి రాజు ను ఆలమూరు యస్ ఐ ఎం అశోక్ అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేసి మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా,ఆలమూరు కోర్టు మేజిస్ట్రేట్ అయిన వి నాగేశ్వరరావు నాయక్ అతనికి నెల రోజులు జైలు శిక్ష విధించినారు అని ఆలమూరు యస్ ఐ తెలియపరచినారు. ఇక మీదట కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులకు ఆలమూరు యస్ ఐ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని,అదే విధముగా హెల్మెట్ను తప్పనిసరిగా ధరించాలని, తమ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు తల్లితండ్రులు ఎదురు చూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి
## ఆదాయ వివరాలు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** శనివారం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 14933 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 7117 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 1523 సుప్రభాతం దర్శనం టికెట్లు 50 తులాభారం టిక్కెట్లు 8 కళ్యాణ కట్ట టిక్కెట్లు 537 లడ్డు ప్రసాదం విక్రయిం 35672 పులిహోర ప్రసాదం విక్రయిం 13658 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,70,028/- లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,75,177/- లు గోశాల విరాళం ద్వారా 2,536/-లు లడ్డూ కవర్లు విక్రయిం ద్వారా 3,365/-శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 7,46,650/- లు శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 14,23,400/- లు శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 16,99, 668/-లు శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 400/- శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 21,480/- శ్రీ స్వామి వారి సుప్రభాత టిక్కెట్లు విక్రయం ద్వారా వచ్చిన రుసుము 20,000/- శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 5,35,080/- శ్రీ స్వామి వారి పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 1,36,580/- ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,27,111/- మొత్తం రుసుము రూ: 52,61,475/-. వచ్చినవని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ గంటి, పొడగట్లపల్లి గ్రామాలలో ఆర్ అండ్ బి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రయాణికుల సౌకర్యం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమంలో భాగంగా గంటి,పొడగట్లపల్లి గ్రామాలలో అభివృద్ధి పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తపేట మండలం గంటి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు రిపేర్ నిమిత్తం 50 లక్షల రూపాయలు అలాగే రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో ఆర్ అండ్ బీ రోడ్డు రిపేర్ నిమిత్తం 82 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనుమతులను పరిశీలించి మంజూరు చేయాలి

**- మంత్రి నారాయణ**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** లే అవుట్లు, బిల్డింగ్ నిర్మాణ అనుమతుల కోసం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కవుడా), కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అనుమతులు మంజూరు చేయాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పి నారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ నగరానికి విచ్చేసిన మంత్రి నారాయణతో బాటు కాకినాడ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి షాన్ మోహన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), కమిషనర్ భావన, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంలతో కలిసి శారదమ్మ గుడి సమీపంలో ఉన్న నగరపాలక సంస్థ కార్యాలయంలో కాకినాడ నగరపాలక సంస్థ, అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ టౌన్ప్లానింగ్, అర్బన్ అథారిటీస్ విభాగాలపై అధికారులతో చర్చించారు. నగరపాలక సంస్థ, కవుడా పరిధిలో కన్వర్షన్ ఆఫ్ ల్యాండ్స్, లే అవుట్స్, బిల్డింగ్ ప్లాన్స్ అనుమతులపై ఆరా తీశారు. ఎన్నింటికి అనుమతులు ఇచ్చారు..? ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నాయి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె మనోహర్, సెక్రటరీ ఎ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్వో డి పృధ్వీచరణ్, సీటీ ప్లానర్ రామచంద్రరావు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పసలపూడిలో కైలాస భూమి అభివృద్ధి



**ఎమ్మెల్యే వేగుళ్ళ చేతుల మీదిగా ప్రారంభోత్సవం**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం, పసలపూడి గ్రామంలో ఉన్న కైలాస భూమిలో సుమారు రూ.26.00 లక్షలతో శివుని విగ్రహం ఏర్పాటు చేసి, విశ్రాంతి భవనం, వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. అభివృద్ధి చేసిన కైలాస భూమిని శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయవరం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున దారుణం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అనాతవరంలో తన పొరుగింటి మహిళను కత్తితో నరికిన వ్యక్తి, గతం నుండి ఇద్దరిమధ్య ఇంటి సరిహద్దు వివాదం నడుస్తుండగా శనివారం ఆ వివాదం మరింత రాజుకొంది. ఆగ్రహంతో తన పొరుగింటి వివాహిత చేట్ల మాలతిని కత్తితో నరికిన పంతగంటి జయ రామకృష్ణ. తీవ్రంగా గాయపడిన మాలతిని అమలాపురంలో ఆసుపత్రికి తరలించగా, నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లుగా తెలియవస్తోంది. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.





# సమయపాలన లేని వైద్యులపై కొరడా

**- నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించను - ఎమ్మెల్యే ఆగ్రహం - విద్య విధానంలో పెను మార్పులు**
**- ప్రభుత్వ విద్యా మెరుగుకు చర్యలు మండల సమావేశంలో ఎమ్మెల్యే**




**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ వైద్యులు తప్పని సరిగా ఆసుపత్రుల్లో విధులు నిర్వహించాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. ద్వారపూడి పి హెచ్ సి లో వైద్యులు సరిగ్గా వుండటం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆసుపత్రి వైద్యులు జగదీష్ ను ఆయన నిలదీశారు. పనితీరు మెరుగు పర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యావిధానంలో పెను మార్పులు తీసుకు వచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేశవరంలో ఓల్టేజి సమస్య పట్టిపీడిస్తుందని ఎంపీటీసీ అన్నందేవుల కృష్ణారావు ఆరోపించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి గజ్జి వెంకట రమణ, గ్రామ కార్యదర్శులు ఆకుల వెంకట రమణ, సుబ్బారావు, అనిల్, వర్మ , తహసిల్దార్ తేజస్వరరావు, ఎంపీడీఓ కార్యాలయ సుపరిండెంట్ ప్రసాద్ సిబ్బంది, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నేటి ప్రగతికి మహిళాలే దిక్సూచి

**- మహిళ లేనిదే మరో తరం లేదు**



**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం మారేడుబాక గ్రామ సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మారేడుబాక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాట్లాడుతూ విద్యా, వైద్య, శాస్త్ర సాంకేతిక, వ్యాపార, రాజకీయ రంగాలలో మగవారితో సమానంగా పోటీ పడుతూ అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభ చాటుతున్నారని ఒక తల్లిగా, భార్యగా, సోదరిగా, మగవారి విజయానికి వెన్నంటి ఉండే మహిళలతోనే దేశాభివృద్ధి సాధ్యమవు తుందన్నారు అనం తరం మహిళా ప్రజా ప్రతినిధులు, హెల్త్ డిపార్ట్మెంట్‌కు చెందిన మహిళా ఉద్యోగులు, సచివాలయం, అంగన్వాడి, పారిశుధ్య మహిళా కార్మికులను గ్రామ పెద్దలతో కలిసి జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు.

# వైయస్సార్‌నగర్‌లో ఉమెన్స్ డే దినోత్సవం




**రామచంద్రపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణం ఐదో వ వార్డు వైయస్సార్ నగర్ నందు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అనపర్తి కోఆర్డినేటర్ మద్దా ప్రసాద్ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మద్దా ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, దుర్గాబాయి దేశ్ముఖ్, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి,మదర్ దెరిస్సా,ఇందిరాగాంధీ ఇలా చాలామంది వీరవనితలు గురించి మాట్లాడుతూ,వారి లాగే కుటుంబానికి దేశానికి ఆదర్శంగా నిలవాలని, మహిళందరిని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి బుంగ రాజు,ఇన్సూరెన్స్ కో ఆర్డినేటర్ యస్.రవితేజ మద్దా బాబురావు,ఎక్కువ సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంపి ఆద్వర్యంలో మహిళా దినోత్సవం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు తాము ఎన్నుకున్న రంగాల్లో అత్యంత ప్రతిభ చూపి గుర్తింపు పొందాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇమ్మిడిసెట్టి జ్యోతిర్మయి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండపేట పి ఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో మండపేట కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బిక్కిన పద్మ గోపాలకృష్ణ, డాక్టర్ ఇమ్మిడిశెట్టి జ్యోతిర్మయి విశ్వనాథ్ లను ఘనంగా సత్కరించారు. కమ్యూనిటీ పారామెడిక్స్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్( ది.పియంపి అసోసియేషన్) ఆద్వర్యంలో జిల్లా పిఎంపి అద్యక్షులు కోన సత్యనారాయణ ఇరువురికి శాలువాకప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పి ఎంపి అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్లా వెంకట రమణ,కార్యదర్శి ఇరవాడ రవికుమార్,కోశాదికారి వానపల్లి కనకరాజు, మారిశెట్టి సత్యనారాయణ,పొన్నాడ శ్రీనివాసరావు, మండిపూడి చంద్రశేఖర్, పుత్సలకాశీ,ఇరవాడ ఏడుకొండలు,గాలంకి నాగేశ్వరరావు,పిల్లా సతీష్, ,శ్రీను పియంపిలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సూర్య ప్రకాష్



**రామచంద్రపురం నియోజక వర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గ మహిళా సోదరీమణులకు అదేవిధంగా కొన్ని దశబ్దాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న అక్క చెల్లెమ్మలకు, మహిళా ప్రజా ప్రతినిధులకు అందరికీ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పిల్లి ప్రకాష్ మాట్లాడుతూ గత మన ప్రభుత్వ పరిపాలనలో మహిళాభ్యున్నతికి సాధికారతకు పెద్దపీట వేసి, దాదాపు 32 పథకాల ద్వారా వారికి భరోసా కల్పించి, ప్రతి పనిలో కూడా 50 శాతం కేటాయిస్తూ తొలిసారిగా చట్టం చేసి, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళల భద్రత, క్షణ కోసం దిశ వ్యవస్థను ప్రవేశపెట్టిన వ్యక్తి మన మాజీ ముఖ్యమంత్రి, వైయస్ ఆర్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డికె చెల్లుతుందన్నారు. అలానే రాబోయే రోజుల్లో మీరు అన్ని రంగాల్లో మహిళలందరూ అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా..

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్యనారాయణ గార్డెన్స్ లో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజవరపు అచ్చం నాయుడు అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు టిడిపి సీనియర్ నాయకులు మెట్ల రమణబాబు ఆముడా చైర్మన్ అల్లడి సోంబాబు కలెక్టర్. ఎస్పీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం టిడిపి సీనియర్ నాయకులు రేపు శీను తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజ్ ప్రారంభం

**- సెయింట్ యన్ గ్లోరియస్ వారి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :**-రామచంద్రపురం పట్టణంలో స్థానిక రాజగోపాల్ సెంటర్ నందు నూతనంగా జూనియర్ కళాశాల ప్రారంభించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా గుర్తింపు పొందిన ఈ సంస్థ శనివారం ఉదయం రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం మరియు పట్టణ ప్రథమ పౌరురాలు గాదంశెట్టి శ్రీదేవిశ్రీధర్ అలానే పోలిశెట్టి చంద్రశేఖర్ ఇతర ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సంవత్సరం నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్‌లో అడ్వాన్స్ బోధన రామ చంద్రపురం పట్టణంలోనే కాక మరియు రాయవరం మండపేట రామచంద్రపురం రూరల్ ప్రాంతాల్లో పేరుపొందిన విద్యా సంస్థల సెయింట్ గ్లోరియా వారి నిర్వహణ క్రమంలో డైరెక్టర్లు టి.శ్రీకాంత్ చంద్రకాంత్, గోవింద్, సుధీర్ తదితరుల పర్యవేక్షణలో అత్యుత్తమ బోధన అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లితండ్రులు విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## నన్నయ్య యూనివర్సిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ క్యాంపస్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ స్టూడెంట్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోస్టర్స్ ద్వారా మహిళల విద్య, మహిళా సాధికారత, మహిళల అభివృద్ధి, శాస్త్ర - సాంకేతిక రంగాలలో మహిళామణుల పాత్ర, మహిళల విజయ గాథలు, క్రీడలలో రాణిస్తున్న మహిళా క్రీడాకారిణులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళ సంక్షేమం రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం తదితరమైన అంశాలను విభాగ విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సల ర్ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ మహిళా దినోత్సవం పురస్కరించుకొని అర్థవంతంగా చక్కని సందేశాలతో కూడిన పోస్టర్స్ ప్రదర్శించారని పొలిటికల్ సైన్స్ స్టూడెంట్స్ క్లబ్ విద్యార్థులను మరియు కోర్స్ కో ఆర్డినేటర్ డా.కె.జోసఫ్ స్టీఫెన్ విభాగ సహాయ ఆచార్యులు డా.కె.హరి బాబు, డా.యం.గోపి, డా.నానిబాబు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ యం.పోచయ్య ఇతర విభాగ సహాయ ఆచార్యులు, విద్యార్థులు పోస్టర్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

# శుద్ధి..శుభ్రం లేని ఓఎన్జిసి డౌన్ డౌన్

**- గ్రామ అభివృద్ధి బాధ్యత పట్టని ఓఎన్జిసి డౌన్ డౌన్ - ఓడలరేవు ఓఎన్జిసి వద్ద గ్రామస్తులు, కూటమి నాయకులు ధర్నా**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు ఓఎన్జిసి గేట్ వద్ద టీడీపీ మండల అధ్యక్షులు దెందుకూరు సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు, కూటమి నాయకులతో కలిసి ధర్నాని ఉధృతం చేసారు. అధిక సంఖ్యలో కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొని ఓఎన్జిసి పరిసర ప్రాంతాల్లో శుద్ధి శుభ్రం లేని ఓఎన్జిసి డౌన్ డౌన్,గ్రామ అభివృద్ధి ని గాలికి వదిలేసిన ఓఎన్జిసి డౌన్ డౌన్ అంటూ రోడ్డుపై తిరుగుతూ నిరసనలతో హొరెత్తించారు. గ్రామానికి ఇవ్వవలసిన మైంటెనెన్స్ ఉద్యోగాలు గ్రామస్తులకు ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. అనంతరం గ్రామస్తులు, కూటమి నాయకుల తో కలిసి ఓఎన్జిసి గేట్ ఎదురుగ ఉన్న గోడ చుట్టూ పేరుకుపోయిన చెత్త, చెట్లును తొలగించి శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరు సత్తిబాబు రాజు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లు విష్ణుమూర్తి, కొల్లు త్రిమూర్తులు, లేనిన్ బాబు, జనసేన నాయకురాలు గంగ, మండల ఎస్సీ సెల్ పచ్చిమల ఏడుకొండలు, ఎమ్ కె, పలువురు కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ స్వగృహం వద్ద ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ క్యాంప్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ సృష్టికి మూలం “స్త్రీ” అని, ప్రతి మహిళను పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పిటిసి కొనుకు గౌతమి మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ, కొమరిగిరి పట్నం సర్పంచ్ రాపాక విజయలక్ష్మి, ఎంపిటిసిలు పోలుసుగంటి రాజేశ్వరి, దొమ్మేటి శాంతిభవాని, బసవాని పద్మ, రేవు శ్రీనివాసరావు, గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

### యంగ్ మైండ్స్... టెర్రర్స్ గార్డెన్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు

**- ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పేరా భక్తుల రాజశేఖర్**




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** నేటి మహిళలు అంతరిక్షంలో కూడా పయనిస్తూ తమ శక్తి సామర్థ్యాలు అపారమని నిరూపించు కుంటున్నారన ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాజశేఖరం పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని యంగ్ మైండ్స్ రేపటి కోసం, సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో గోదారి గుంట కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యంగ్ మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టర్) అధ్యక్షతన సమావేశం జరిగింది. మరో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మేయర్ పావని తిరుమల కుమార్, సిటిఆఫ్ టెర్రస్ గార్డెన్ అడ్మిన్‌కే ముని ప్రసాద్ పాల్గొన్నారు. కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, టీవీఎస్ తిలక్ బాబు, జాతీయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణ, నరాల కృష్ణ కుమార్, జయరాజు,తదితరులు పాల్గొన్నారు.



## అంబటి భూలక్ష్మికి నామన రాంబాబు సన్మానం

**మామిడికుదురు / పి. గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబుని మగటపల్లి గ్రామంలోని ఆయన స్వగృహం నందు శనివారం మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా నామన రాంబాబుని కలిసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భూలక్ష్మి ని ఘనంగా నామన రాంబాబు సన్మానించారు.



## వైసిపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి పార్టీ కోనసీమ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్ స్వగృహం వద్ద మహిళా దినోత్సవ వేడుకలు వైసీపీ పార్టీ నాయకులు మహిళ నాయకురాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు . బొమ్మి ఇజ్రాయిల్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నానీ. రెడ్డి సత్య నాగేంద్ర మణి. కుడిపూడి భాగ్యలక్ష్మి. పందిరి శ్రీహరి. కుంచె రమణారావు. వంగ గిరిజ కుమారి. ఒంటెద్దు వెంకన్న నాయుడు. మట్టపర్తి నాగేంద్ర. ఉండు వెంకటేష్. నూలు రమేష్. తదితరులు పాల్గొన్నారు.







# మహిళా సాధికారతకు కృషి చేసింది టిడిపి

### మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకేయాలని, వారు కోరుకున్న రంగంలో అగ్రగామిగా నిలవాలని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆకాంక్షించారు. వలసపాకలలోని తమ నివాసం వద్ద నియోజక వర్గ మహిళానాయకులు, కార్యకర్తలు మాజీ శాసన సభ్యురాలు పిల్లి అనంత లక్ష్మికి పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. స్వతంత్రంగా నిలబెట్టేలా చేసిన వ్యక్తి చంద్రబాబు అని, వర్క్ ఫ్రమ్ హెూమ్ పాలసీకి శ్రీకారం చుడుతూ ప్రతి ఇంట్లో 18 నుంచి 50 ఏళ్లలోపు ఉన్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కి,కూటమి ప్రభుత్వానికి మహిళా దినోత్సవం సందర్భంగా మా మహిళల తరఫునుంచి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజలోనే రాణించాలి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు అందరూ అన్ని రంగాల్లో ముందంజ లోనే రాణించాలని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కించు జోగిరాజు పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పొదురపాక గిరిజన గ్రామంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గొట్టుపల్లి సుంకరమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కించు జోగిరాజు మాట్లాడారు.



కేంద్రంలోను, రాష్ట్రంలోను ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వాలు ప్రజా రంజకమైన ప్రజా పాలనను అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవర రామకృష్ణ యాదవ్, చిరిపల్లి బాబ్జి, గొట్టుపల్లి నాగరత్నం, ఎన్నికల బూత్ కమిటీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతే అంతర్జాతీయ మహిళా దినోత్సవం లక్ష్యం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికల హక్కులను రక్షించే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తారని తూర్పు గోదావరి జిల్లా నాబార్డు డిడిఎం. డాక్టర్ సోమనాయుడు పేర్కొన్నారు. ప్రపంచంలోని మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను, వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల గురించి వేదికగా ఈ వేడుకలు నిలుస్తాయన్నారు. లింగ సమానత్వం గురించి అవగాహన కల్పిస్తూ మహిళా సాధికారతకు మద్దతును ఇస్తూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల హక్కులు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సహకారాలపై అవగాహన కల్పించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం లక్ష్యంగా సోమనాయుడు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ, జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో "జయహెూ మహిళ" మకుటంతో "చర్యను వేగవంతం చేయండి" అనే నినాదంతో మహిళలు, బాలికలు అందరికీ హక్కులు, సమానత్వం, సాధికారత లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను



శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి సోమనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చట్టపరంగా బాలికలు, మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేదికలపై చర్చిస్తారు అన్నారు. వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి వాటిని తెరపైకి తీసుకొస్తూ సత్కరిస్తారు. వారిని మాదిరిగా చూపిస్తూ భయం లేకుండా, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ముందుకు విజయవంతంగా ఎలా వెళ్లాలో అవగాహన కల్పిస్తారు అన్నారు. ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్న మహిళలకు దక్కాల్సిన చట్టాలు, భద్రతా ఏమిటో అవగాహన కల్పిస్తారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తారు. అమ్మాయిలకు చదువు ఎంత ముఖ్యమో చెప్తూ అవగాహన కల్పిస్తూ సభలు నిర్వహిస్తారని తెలిపారు. అందుకే ఈ ప్రత్యేక రోజుకు ప్రపంచ వ్యాప్తంగా విభిన్న దేశాల నుంచి మహిళలకు మద్దతును అందిస్తారని తూర్పు గోదావరి జిల్లా నాబార్డు డిడిఎం. డాక్టర్ సోమనాయుడు పేర్కొన్నారు. మరో అతిథి "స్వరాజ్య అభ్యదయ సేవా సమితి" సిఈఓ యాళ్ళ పద్మలత, ఈ విద్యాలయాల కమిటి చైర్మన్ అందుగల అనూష మహిళల గూరించి మాట్లాడారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ పోటీల్లోని విజేత విద్యార్థినిలకు బహుమతులనుబహూకరించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం ప్రభుత్వ ఆస్పత్రి ఎం.ఎల్.హెచ్.పి. రత్నశ్రీ,, స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి సభ్యులు, బాలికా విద్యాలయ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి 11వ వార్షికోత్సవం

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారు 11 వ వార్షికోత్సవ వేడుకలు బ్రహ్మశ్రీ పోసినపెద్ది నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ శ్రీ అభయాంజనేయ స్వామి వారుకి తమలపాకుల దండలు వివిధ రకాలు పుష్పాలుతో పువ్వులు దండలుతో స్వామి వారుకి అలంకరణ చేశారు. ఈ 11వ వార్షికోత్సవం లో గ్రామం లో పెద్దలు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారుని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



### శ్రీ కార్స్.. సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన


## యువ నాయకుడు పంతం సందీప్



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్వో వాటర్ ద్వారా కార్లు మరియు బైకులు వాటర్ సర్వీసింగ్ చేయడం ద్వారా నాణ్యమైన సర్వీసింగ్‌తో పాటు కస్టమర్లకు అందుబాటులో ఉన్న రేట్లతో శ్రీ కార్స్ మీ ముందు ఉందని ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు యువ నేత పంతం సందీప్ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం మెయిన్ రోడ్డు మహేంద్ర షో రూమ్ పక్కన గల శ్రీ కార్స్ బైక్స్ సర్వీసింగ్ సెంటర్‌ను సందీప్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా తిమ్మాపురం గ్రామ జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు మాదారపు తాతాజీ పాల్గొన్నారు. అనంతరం శ్రీ కార్స్ అధినేత సిహెచ్ సంతోష్ మాట్లాడుతూ ఆర్వో వాటర్ ద్వారా బైకులు మరియు కార్స్ వాటర్ సర్వీసింగ్, చసిస్ పాయింట్ మరియు పిపిఎఫ్ మొదలగునవి సరసమైన ధరలో అందుబాటులో కస్టమర్లకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యువనాయకుడు పంతం సందీప్‌కు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర కృష్ణ ఉమామహేశ్వరి దంపతులు, గౌతమ్, వర్త్ కంపెనీ అధికారులు రాంబాబు, అనిల్ మరియు తాతాజీ యూత్ సభ్యులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## రైతుల నీటి కష్టాలను పరిష్కరించాలి

### - ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు వళ్ళు రాజబాబు



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని ప్రాంతాలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో పర్యటించి నీటి ఎద్దడి వల్ల కలిగే ఇబ్బందులను గురించి తెలుసుకున్నారు. సుమారు 60 ఎకరాల వరి పొలాలను సందర్శించి నీటి సమస్యలను తెలుసుకున్నారు. శనివారం సిపిఎం సైకిల్ యాత్ర బృందం పోలేకుర్రు పంచాయతీలో రైతుల వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తో తమ సమస్యలను తెలియజేశారు. కౌలు రైతులు, సిపిఎం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు

### - రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన పార్టీ ఆవిర్భావ సభకు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం చిత్రాడ గ్రామంలో 12వ ఆవిర్భావ సభ నభూతో నా భవిష్యత్తు అన్న రీతిగా ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ శనివారం కాకినాడ సిటీలో కుళాయి చెరువు ప్రాంగణంలో ఉన్న గోదావరి కలక్షేత్రం లో ఆవిర్భావ సభకు వచ్చే వారికి ఏ విధమైన ఇబ్బందులు రాకుండా చూసుకునేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు ఆ కమిటీలకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేసేందుకు కంట్రోల్ రూమ్ ను మనోహర్ ప్రారంభించారు , ఆవిర్భావ సభకు వచ్చే ఇరు రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాల నుంచి వచ్చే జనసైనికులు వీర మహిళలు నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు వారె ఎవ్వరికీ ఏ విధమైన ఇబ్బందులు కలవకుండా చూసేందుకు ఎప్పటికప్పుడు ఈ కంట్రోల్ నుంచి తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ తో సహా అందరూ పర్యవేక్షిస్తారని మనోహర్ తెలిపారు ,ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలందరూ ఇప్పుడిప్పుడే రాక్షకపాల నుంచి ఊపిరి పీల్చుకుంటున్నారని ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక పథకాలు ద్వారా ప్రజలకు మంచి చేసేందుకు తమ ప్రయత్నిస్తుంటే జగన్మోహన్ రెడ్డి అండ్ కో మాత్రం తమ చిన్నాన్న ను చంపిన వారిని సాక్ష్యలను ఒకొక్కరిణి అంత మొందెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కనీసం శాసనసభకు వచ్చి ప్రజలకు ఏమైనా ఇబ్బందులు



ఉన్నాయా అని ఆలోచించే కనీస జ్ఞానం లేకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అన్నారు, ఏది ఏమైనా తమ పార్టీ ఆవిర్భావ సభ ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని ఆ విధంగా అన్ని ఏర్పాట్లు తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఈ విషయంలో ఏర్పాట్లు చేస్తున్నట్టు దానికి తమ పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి శ్రమిస్తున్నారని మనోహర్ వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ ఆవిర్భావ సభ జరిగిన 12 సంవత్సరాల కాలంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని తగిన సముచిత న్యాయం చేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, నిమ్మల జయ కృష్ణ, లోకం మాధవి, కొత్తపల్లి సుబ్బారాయుడు, పంచమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, కౌడ చెర్మన్ తుమ్మల బాబు, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాళ్ళరేవులో సాగునీటి కోసం రైతుల రాస్తారోకో

### - జాతీయ రహదారిపై ధర్నా చేసిన రైతులు



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం జాతీయ రహదారిపై తాగునీటి కోసం రైతులు రాస్తారోకో చేశారు. ఏపీ కౌలు రైతు సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధాల్వా పంట సమయంలో సాగుకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వాలు స్పందించి తగినంత నీటిని పంట చేతికొచ్చే వరకు సరఫరా చేయాలని రాస్తారోకోలో డిమాండ్ చేశారు. ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు వళ్లు రాజబాబు మాట్లాడుతూ దాల్వా సాగుకు సరిగా నీరందడం లేదని శివారు ప్రాంత భూములకు మరియు నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై రాస్తారోకోతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. స్థానిక కోరింగ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి సత్యనారాయణ రాస్తారోకో స్థలానికి వచ్చి రైతులతో మాట్లాడి, జాతీయ రహదారిపై భారీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ధర్నా విరమించాలని రైతులను కోరారు. ఈ రాస్తారోకోలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి ఎం పి అసోసియేషన్) కాజులూరు కరప మండల యూనిట్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జె వి వి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన గొల్లపాలెం పిఎంపి భవనము నందు కాకినాడ మౌర్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పుల్ల ప్రసాద్‌చే కిడ్నీ సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశమునకు కాకినాడ జిల్లా అధ్యక్షులు కే ఎస్ ప్రసాద్ పి ఎం పి సీనియర్ నాయకులు కే ఎస్ ఎన్ బాబు కె ఎస్ ఆచార్యులు కాజులూరు కరప గౌరవ అధ్యక్షులు షేక్ మస్తాన్ సెక్రటరీ ఆర్ వినాయక కుమార్ ట్రెజరర్ పి యల్ శ్రీనుబాబు కాకినాడ జిల్లా సహాయ కార్యదర్శి కాకినాడ కార్యదర్శి కె శ్రీనివాసరావు కాకినాడ టౌన్ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు తాళ్లరేవు సెక్రటరీ రెహమాన్ షరీఫ్ ట్రెజరర్ మోహన్ యానం అధ్యక్షులు చిక్కాల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి సలాది వీరభద్రరావు గుబ్బల నాగేశ్వరరావు దంగేటి ప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి

### - లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం



**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** రాజీకాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి. పరిష్కారమని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్ట్ ఇంచార్జ్ నాయాధికారి వి.నాగేశ్వరరావు నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన ఆలమూరు జూనియర్‌సివిల్ కోర్టులో ఇంచార్జ్ న్యాయాధికారి నాగేశ్వరరావు నాయక్ అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. వివిధ కేసులు రాజీ చేసుకునేందుకు కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు ఎంతో కాలంగా పెండింగులో ఉన్న కేసులను పరిష్కరించుకుని సుహృద్భావ వాతావరణంలో జీవించాలని ఆకాంక్షించారు. రాజీ మార్గమే రాజమార్గం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పలివేలఆధ్వర్యంలో సి.పి.ఐ ఎంఎల్ పార్టీ కార్యాలయములో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజవర్గం సీతానగరం మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయము నందు పలివెల వీరబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిపించారు. రంపచోడవరం జిల్లా మహిళా అధ్యక్షురాలు కారం మల్లయమ్మ రాజీవ్ నగర్ నియోజకవర్గం అధ్యక్షురాలు పలివెల జ్యోతి జనసేన పార్టీ మండల కమిటీ నెంబరు కామాడి వరలక్ష్మి పార్టీ కార్యాలయం ఇన్చార్జి రామలక్ష్మిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.100 మంది మహిళలకు చీరలు, స్వీట్ బాక్సు భోజనం పార్సిళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కమిటీ నెంబరు నందమూరి చిట్టి స్వామి, మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సీనియర్ జర్నలిస్ట్ గోలకోటి శివ ప్రసాద్ మృతిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** గోలకోటి శివప్రసాద్ గత కొంతకాలంగా రాజమహేంద్రవరం హాస్పటల్లో చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ సీతానగరం మండలంలో దాదాపు 15 సంవత్సరాలుగా పత్రికా రంగాలలో ప్రతినిధిగా ఉంటూ అనేక సేవలు అందించిన శివప్రసాద్ లాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. శివప్రసాద్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, వార్తా సంస్థలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి సుదీర్ఘకాలం పాటు అదే పత్రికా రంగంలో ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. సీనియర్ జర్నలిస్ట్ గోలకోటి శివప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.



## సాధన మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
మహిళా సాధికారత, స్త్రీ శిశు సంక్షేమం సాధనలో సాధన మహిళా మండలి దృఢచిత్తంతో ముందుకు వెళుతుందని సాధన మహిళా మండలి అధ్యక్షురాలు పి.సుజ్ఞాన కుమారి అన్నారు. సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో సాధన మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రస్తుతం సమాజంలో మహిళలపై, ఆడబిడ్డలపై వివిధ రూపాల్లో దాడులు జరుగుతున్నాయని, ఇది మహిళా లోకం సమైక్యంగా ఎదుర్కొని మన కాళ్లపై మనం నిలబడాలని, మహిళలపై జరిగే దాడులను, అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని, సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, అంతేగాక సాధనా మహిళా మండలి ఎల్లప్పుడూ మహిళలు, ఆడపిల్లల పక్షంలో కృషి చేస్తుందని, అండగా ఉంటుందని, పోరాడుతుందని పి.సుజ్ఞాన కుమారి మహిళలకు భరోసా కల్పించారు. మండల స్థాయిలో వివిధ రంగాలలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళలను గుర్తించి ఉన్నత రీతిన సత్కరించారు. పురుషోత్తపట్నం ఏఎన్ఎం బర్రె పద్మజ్యోతి, హైదరాబాద్ ఏ.ఏ.జి హాస్పిటల్ జి.ఎన్.ఎమ్ కారిచర్ల రమ్య, అంగన్వాడీ టీచర్ పుట్టా రామలక్ష్మి, ఏఎన్ఎం బండి మంగ, యూబీఐ బ్యాంకు రైతు మిత్ర కాజా రమ, వేములపల్లి లక్ష్మి, స్థానిక మహిళా మండలి సభ్యులు అంగర వెంకటలక్ష్మి, చింతపర్తి మేరీ, కండెల్లి విజయలక్ష్మి లను పుష్పమాలతో, దుశ్శాలువతో, మెమెంటుతో, కిరీటములతో అలంకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాధన మహిళా మండలి లబ్ధిదారులుగా ఉన్న మహిళలు, ఆడపిల్లలు, వృద్ధులు, వికలాంగులు సుమారు 100 మంది పాల్గొన్నారు. సంఘ కోశాధికారి రావూరి సుధారాణి, కోఆర్డినేటర్ పసలపూడి రాజీవ్ కుమార్, ముఖ్య సలహాదారు పసలపూడి వెంకటరత్నం లు పాల్గొని పలు సూచనలు చేశారు. యనమదల రమణ,యాళ్ళ అర్జునుడు, రాయి లాజరు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## రాజమండ్రి పీఎంపీలచే ఘనంగా మహిళా దినోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్.**
ప్రపంచవ్యాప్తంగా మహిళల సాధికారతను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా శనివారం హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు సౌత్ జోన్ డీఎస్పీ ఎస్ భవ్య కిషోర్ ,మహిళా వైద్యురాలు డాక్టర్ పాసర్ల లక్ష్మి ప్రసన్న లను కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతన ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి మహిళలందరికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ భవ్య కిషోర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించడంతో పాటు,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించేవిధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దినోత్సవం ప్రేరణగా మహిళలకు అవకాశాలను కల్పించడం, మహిళల ఆరోగ్య పరిరక్షణ కు ఆరోగ్య శిబిరాలు, మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వం, విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ అన్ని మంచి విజయాలను పొందుతారని అన్నారు. అనంతరం మహిళా పీఎంపీ సభ్యులను చీరలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, మండల కార్యదర్శి మట్టా రమేష్,కేఎస్ఎస్ఎన్ రెడ్డి, సుంకర శ్రీనివాస్,ఏ సురేష్ బాబు, కోలా లక్ష్మీ నారాయణ, ఎమ్ బాపూజీ తదితరులు హాజరయ్యారు.

## ఆయుర్వేద వైద్యంలో నిష్టాతురాలు మేడా లక్ష్మి నాంచారమ్మకు ఘనంగా నివాళిలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముత్యాల ముత్యాలరాయుడు, మేడా మహా మిత్రమండలి ఆధ్వర్యంలో దివంగత మేడా లక్ష్మి నాంచారమ్మ క ఘన నివాళిలు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రముఖ యువ న్యాయవాదులు సుంకర వెంకట భాస్కర రంగారావు,పలివెల వీర్రాజు ,పేరూరి అంబేద్కర్ వార్లు ఆ మహా మాతృత్వాన్ని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఆమె ఎంతోమందికి ఆకలి తీర్చిన మహా హృదయ సాలి అని , ఆమెను నేటికి అనేకమంది ఇండ్లల్లో శుభకార్యాలకు ఆమె చిత్రపఠంతో ఆశీస్సులు పొందుతుంటారని,ఆమె స్వతహాగా గొప్ప ఆయుర్వేద వైద్యంలో నిష్టాతురాలని ,ఆమె జన్మతః గొప్ప సంపన్న జమిందారి కుటుంబంలో జన్మించినప్పటికి అతి సామాన్య జీవితాన్ని గడుపుతు మానవత్వ విలువ లను జయించారు. ఆ మాతృమూర్తి ఈలోకం విడిచి పరమపధించి నప్పటికి ఆమెను నేటికి స్మరించుకుంటూ ఆమె ఆశీస్సులను హృదయ సంకల్పంతో పొందుతూ ఒక నమ్మకాన్ని ఆస్వాదించే వారు ఎంతో మంది నేటికి వున్నారని చెప్పుకోవటానికి మాకు ఎంతో ఆనందంగా వుందని వారు ప్రసంగిస్తు కన్నీటి పర్యాంతం చెందారు.

ఈ కార్యక్రమంలో ఆ మహా మాతృమూర్తి కుమారులు , ప్రముఖ న్యాయవాది,అనేక అవార్డుల గ్రహీత, ప్రజా ఉద్యమ యోధులు,ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పాల్గొని వారి తల్లిని స్మరించుకుంటూ ఉద్విగ్నబరితం అయ్యారు. ఆ మాతృమూర్తి కుమారుడుగా జన్మించినందుకు నా తల్లిదండ్రులకు ఆ జన్మంతం ఋణపడి ఉంటానని, నా తల్లి దండ్రుల హృదయాన్ని నిరంతరం గెలుస్తూనే ఉంటానని, వారి ఆశీస్సులుతో నా జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేస్తున్నానని ,వారి మానవత్వ సేవలను జయిస్తానని ఆయన ప్రమాణం చేసారని వారు తెలిపారు. అనంతరం జోహార్ జోహార్ మేడా లక్ష్మి నాంచారమ్మ అంటు నినాదాలు చేస్తు ఆ మహా మాతృమూర్తిని తలచుకున్నారు.

# సూపర్ సిక్స్ దకవుట్ అయింది

- -హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం
- -ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలీదా
- -రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ ..
- పోలవరంపై కొరవడ్డ చిత్తశుద్ధి
- -సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు విమర్శలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఎన్నికల ముందు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని సీడబ్ల్యుసీ సభ్యులు ,రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి గిడుగు రుద్రరాజు విమర్శించారు. సూపర్ సిక్స్ డకవుట్ అయిందని ఆయన వ్యాఖ్యానించారు. స్థానిక గణేష్ చౌక్ లోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రుద్రరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని సాకులు చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎన్నికల ముందు ఈ విషయం తెలీదా అని ప్రశ్నించారు. పైగా రాష్ట్రాన్ని సుదీర్ఘంగా పాలించిన అనుభవం కూడా ఉంది కదా అని ఆయన వ్యాఖ్యానించారు. ఒక్క పెన్షన్ పథకం మినహా తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతులకు సాయం వంటి హామీలు అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచితం అని చెప్పి, ఒక్క సిలిండర్ అది కూడా అక్కడక్కడా ఇచ్చారని రుద్రరాజు పెదవి విరిచారు. బడ్జెట్ లో కూడా కేటాయింపులు లేవని, అప్పుల్లో రాష్ట్రం ఉందని చెబుతూ మూడు లక్షల కోట్లకు పైగా అంచనాతో బడ్జెట్ పెట్టడం అంకెల గారడీయేనని ఆయన ఎద్దేవా చేసారు. ఇక ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటానన్న పవన్ కళ్యాణ్ కూడా ఏమీ మాట్లాడకుండా తీర్థయాత్రలు చేస్తున్నారని రుద్రరాజు అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ని జాతీయ ప్రాజెక్ట్ గా ప్రకటించిందని అయన గుర్తుచేస్తూ, గత చంద్రబాబు ప్రభుత్వం, ఆతర్వాత జగన్ ప్రభుత్వం కూడా పోలవరం విషయంలో నీరుగార్చారని విమర్శించారు. కనీసం ఇప్పుడైనా పోలవరం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఆయన వాపోయారు. అసలు ఈ ప్రాజెక్ట్ పూర్తవుతుందా అనే అనుమానం కలుగుతోందన్నారు. జాతీయ ప్రాజెక్ట్ కనుక పునరావాస ప్యాకేజి కేంద్రం ఇవ్వాల్సి ఉందని ఆయన స్పష్టం చేసారు. ఢిల్లీ వెళ్లడం, రావడం తప్ప చంద్రబాబు ఈ విషయంలో సాధించేందేమిటని ఆయన ప్రశించారు. సాధారణంగా కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వడం జరుగుతూ ఉంటుందని, అధికారం చేపట్టి తొమ్మిది నెలలు అయినా ఇంకా అభివృద్ధి, సంక్షేమం కన్పించడం లేదని రుద్రరాజు అన్నారు. ఇచ్చిన హామీల అమలుకోసం కాంగ్రెస్ తరపున పోరాటం చేసే సమయం ఆసన్నమైందని అన్నారు. ఏప్రిల్ 8,9లలో గుజరాత్ లో కాంగ్రెస్ సమావేశాల్లో కీలక నిర్ణయం ఈదేశంలో కాంగ్రెస్ పాలన రావాలని చాలామంది కోరుకుంటున్నారని రుద్రరాజు అన్నారు. ఏప్రిల్ 8,9తేదీల్లో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగే కాంగ్రెస్ సమావేశాల్లో అన్ని విషయాలు చర్చించి ఎలాంటి కార్యాచరణ తీసుకోవాలనేది నిర్ణయించనున్నట్లు ఆయన చెప్పారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నూతన విధానం రూపొందగలదని ఆయన సూచించారు. పార్టీలోని అన్ని కమిటీలను ప్రక్షాళన చేసి, ప్రజా క్షేత్రంలో చురుగ్గా పనిచేసేవిధంగా చేయబోతున్నట్లు ఆయన చెప్పారు. గుజరాత్,బీహార్ ఎన్నికలపై రాహుల్ గాంధీ దృష్టి పెట్టారని ఆయన చెప్పారు. కల్సి ఉంటె కలదు సుఖమని ఢిల్లీ ఎన్నికలు మరోసారి స్పష్టం చేశాయని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహులందరికీ రుద్రరాజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మహిళా నేతలు అరిగెల అరుణకుమారి, చామర్తి లీలావతి, జర్నలిస్టు విశాలాక్షిలను ఈసందర్భంగా సత్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, పార్టీ నాయకులు బాలేపల్లి మురళీధర్, బోడా వెంకట్, కొవ్వూరి శ్రీనివాస్, బెజవాడ రంగారావు, దేవత సుధాకర్, చింతాడ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం దక్కకుండా చేసే కుట్రే వర్గీకరణ

- -దళిత వర్గాలు ఈ కుట్రను అర్థం చేసుకోవాలి
- -ఎస్సీ వర్గీకరణ ఇప్పుడు జాతీయ సమస్య
- -ఐకత్యతో పాలకపక్షాల కుట్రను తిప్పికొట్టాలి
- -ప్రత్యేక ఎలెక్టరేట్ గురించి డిమాండ్ చేయాలి
- -ఎస్సీ ఉద్యోగుల ఆత్మీయ సదస్సులో పిఎస్ఎన్ మూర్తి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దళిత, బహుజన వర్గాలకు రాజ్యాధికారం దక్కకుండా చేసే కుట్రే ఎస్సీ వర్గీకరణ అని ఈ కుట్రను దళిత వర్గాలు అర్థం చేసుకోవాలని మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు సోదరుడు, మాజీ ఐడిఎఎస్ అధికారి పిఎస్ఎన్ మూర్తి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఆత్మీయ సదస్సు జిల్లా సంఘ అధ్యక్షులు ఎల్వి ప్రసాద్‌రావు అధ్యక్షతన శనివారం స్థానిక ఆనం రోటరీ హాలులో జరిగింది. ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి,మాల ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ గొల్లపల్లి కెన్నడి బాబుల ప్రోత్సహంతో నిర్వహించిన ఈ సదస్సుకు ఎల్వి ప్రసాద్‌రావు అధ్యక్షత వహించగా కార్యదర్శి జంగం సుబ్బారావు అతిధులకు స్వాగతం పలికారు. ఈ సదస్సులో ముఖ్య విశ్లేషకులుగా పాల్గొన్న పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణను కేవలం మాల మాదిగల మధ్య సమస్యగానే చూడొద్దన్నారు. రాష్ట్రంలో పాలకులుగా ఉన్న రెడ్డి, కమ్మ కులాలు బహుజనులకు రాజ్యాధికారాన్ని దూరం చేయడానికి పన్నిన పన్నాగమే ఈ వర్గీకరణ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి, కాంగ్రెస్‌లకు ప్రత్యామ్నాయంగా బహుజన సమాజ్‌పార్టీ ఎప్పుడైతే వచ్చిందో దాన్ని అణగదొక్కడానికి వర్గీకరణ కుట్ర పన్నారన్నారు. మాల, మాదిగలు ఐక్యంగా ఒకే అభ్యర్థికి ఓటు వేస్తే 71 నియోజకవర్గాలలో గెలుస్తామని, అలాగే మరో 87 నియోగజకవర్గాలను చ్కైతన్యవంతమైన కొద్దిపాటి బీసిల మద్దతుతో గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక వెనుకబాటుతనంతో ఇచ్చేది కాదని, కేవలం అంటరానితనం ప్రాతిపదికన కల్పించబడే దన్నారు. సామాజిక వెనుకబాటుతనం పరిగణలోని తీసుకుంటే బ్రాహ్మణులు కన్నా క్షత్రియులు, క్షత్రియుల కన్నా వైశ్యులు సామాజికంగా వెనుకబడిన వారేనని విశ్లేషించారు. వర్గీకరణ ద్వారా షెడ్యూల్డ్ కులాలలో ఉన్న ఈ కులాన్ని తొలగించడం లేదని చెబుతున్నారని, అయితే వర్గీకరణ చేయడం ద్వారా 15శాతం రిజర్వేషన్‌ల నుండి 6శాతం మాలలకు రిజర్వేషన్ కల్పిస్తే 9శాతం అవకాశాల నుండి దూరం చేయడం అవుతుందని, రెల్లిలకు ఒక శాతం కల్పిస్తే మరో 14 శాతం అవకాశాలను తొలగించడం అవుతుందని, మాదిగలకు 7శాతం రిజర్వేషన్ కల్పిస్తే మిగిలిన 8శాతం నుండి దూరం చేసినట్లు కాదాని ప్రశ్నించారు. వర్గీకరణ అంశాన్ని చాలా లోతుగా అధ్యయనం చేసి, అవగాహనతో పోరాటం చేసినప్పుడే పాలకుల కుట్రను ఎదుర్కోగలమన్నారు. ఇప్పటి వరకు వర్గీకరణ అనేది రెండు రాష్ట్రాల సమస్య అని ఇప్పుడు జాతీయ సమస్యగా మారిందన్నారు. వర్గీకరణ చేస్తామంటే వద్దని చెప్పడం కాదని, ఎందుకు చేయకూడ దన్నది విశ్లేషించగలగా లన్నారు. ఎస్సీలకు చట్టసభల్లో ప్రత్యేకమైన ప్రాతినిధ్యం ఉండాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రత్యేక ఎలక్టోరేట్‌ను ఏర్పాటు చేశారని, అయితే ఇది 10ఏళ్ళు మాత్రమే కొనసాగిందని, 1962 తర్వాత రిజర్వుడు స్థానాల విధానం వచ్చిందన్నారు. ద్విసభ్య నియోజకవర్గాలలో ఎస్సీలు అందరూ ఒక ఎస్సీతో పాటు, ఇతర నాయకుడుని ఎన్నుకునే అవకాశం ఉండేదన్నారు. ఇప్పుడు కూడా ప్రత్యేక ఎలక్టోరేట్ గురించి ఐక్యతతో పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మేరకు మన హక్కులు కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉండి పోరాటాలు సాగించాలన్నారు. ఇటువంటి సదస్సులు నిర్వహించడం అభినందనీయ మన్నారు. అఖిల భారత మాల జెఎసి ఛైర్మన్ ఉప్పలేటి దేవిప్రసాద్, భారతీయ భౌద్ధ మహాసభ సమతా సైనికదళ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాల సుదర్శనం, ఎపి మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతలపాటి జగదీష్, ఆంధ్రయూనివర్శిటీ ప్రొఫెసర్ ఎన్ఎడి పాల్, ఎపిఇపిడిసిఎల్ జనరల్ సెక్రటరీ చొప్పల సాయిబాబా, మాల ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ గొల్లపల్లి కెన్నడి బాబు తదితరులు మాట్లాడుతూ మాలలలో ఐక్యతను తీసుకువచ్చి ఒకతాటిపై నడిపించడానికే ఈ సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. అంబేద్కర్ వాదులుగా రిజర్వేషన్‌ల అంశంలో జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడానికి ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. ఈ సదస్సులో కుసుమ రాజకుమారి, జ్యోతి, పాము బాబూరావు, సోమాబత్తుల విజయ్‌కుమార్, అర్ధాల కుమార్‌బాబు, ఎలిపే శ్రీనివాస్, జిల్లెళ్ళ వెంకటేశ్వరరావు, ఊసురుమర్తి రామారావు, నామాల కానేరాజ్, తుమ్మల తాతారావు, నల్లి వెంట్రావు, నక్క విజయ్, డి. సత్యకుమార్, సిహెచ్ కూర్మయ్య,లాజర్ మాల ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రయివేట్ ఉద్యోగులు,మాల వ్యాపారవేత్తలు హాజరై విజయవంతం చేశారు.

## మహిళల పట్ల అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- మహిళా అభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యం
- హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- వివిధ రంగాలకు చెందిన మహిళలను ఘనంగా సత్కరించిన డాక్టర్ కండవల్లి లక్ష్మి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యం అవుతుందని హూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలకు చెందిన మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, రాజమండ్రి సెంట్రల్ జైల్ డి అండ్ఎంహెచ్ ఓ డాక్టర్ కోమలి, జాబిల్లి హాస్పిటల్ డాక్టర్ మేరీ వసంతి, డాక్టర్ హారతి,జనసేన వీర మహిళ కోమలి హేమ, మాజీ వైస్ ఎంపీపీ రాజానగరం మండలం వంక మాధవి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖండవల్లి లక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 45 సంవత్సరాల క్రితం ప్రారంభించినట్లు తెలిపారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హూమన్ రైట్స్ ప్రొటెక్షన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మహిళా హక్కులు కాపాడడంతో పాటు, గృహ హింస చట్టాలపై మహిళలకు అవగాహన కల్పిస్తుంది అని తెలిపారు. అలాగే దగాపడ్డిన మహిళల పట్ల అండగా ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. మహిళలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు 50 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా కుక్కర్లు పంపిణీ చేశారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళా చట్టాలు పనిచేసే చోట మహిళపై జరుగుతున్న దురాగతాలు అఘాయిత్యాలపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలు టీచర్స్, డాక్టర్స్, లాయర్లు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేసిన మహిళలు,మెడికల్, క్రైస్తవ మిషనరీ మహిళలు, హౌస్ వైఫ్ లు తదితర రంగాలకు చెందిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూలీ ఫౌండేషన్ సంస్థ అధినేత జూలియమ్మ,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షురాలు ఖండవల్లి బేబీ,రాజానగరం నియోజకవర్గం డైరెక్టర్ సిర్రా లక్ష్మి, గ్రేస్, మణి తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ గొలకోటి శివప్రసాద్ మృతికి సంతాపం తెలిపిన
## సిపిఐ (ఎం ఎంల్ ) పల్లి వెలుగు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం ప్రభాతవార్త పేపర్ విలేకరి గొలకోటి శివప్రసాద్ మృతి చెందడం ఎంతో బాధాకరమని, మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభాతవార్త పేపర్ రిపోర్టర్ గా పనిచేస్తూ ఉన్నారు.అనారోగ్యంతో మృతి చెందిన గొలకోటి శివప్రసాద్ సీతానగరం మండల కేంద్రాలలో అందరికి పరిచయం ఉన్న వ్యక్తని, మంచికి మారుపేరుగా నిలిచి అనురాగం, ఆప్యాయత, కలిగిన వ్యక్తని ఆయన మరణ వార్త చాలా బాధాకరం అని, రిపోర్టర్ గా ప్రజల సమస్యలపై చాలా విలువైన సమాచారం రాసేవారని అలాంటి వ్యక్తి దుర్మణం చెందడం ఎంతో బాధాకరమని, గొలకోటి శివప్రసాద్ ఆత్మ శాంతించాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని గొలకోటి శివప్రసాద్ మృతి పట్ల సిపిఐ (ఎం ఎంల్) పల్లి వెలుగు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు సంతాపం తెలియజేశారు.




## మహిళలు అన్ని రంగాల్లో దూసుకు పోతున్నారు- పెందుర్తి
### - సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు బహుమతి ప్రధానం.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో శరవేయంగా దూసుకుపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు పెందుర్తి అభిరామ్ అన్నారు. శనివారం కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ లో జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థి విద్యార్థులను అభినందించారు. అనంతరం సైన్స్ ఫెయిర్ విజేతలకు అభిరామ్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కరస్పాండెంట్ పెనకటి గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మహిళా దినోత్సవం పరిష్కరించుకొని, పలువురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అభిరాం మాట్లాడుతూ నింగి నుండి అంతరిక్షం వరకు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగాధర్, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







### చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి లో
## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏరియా ఆసుపత్రి లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడంలో గ్లోబల్ కమ్యూనిటీలో చేరాము అని ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా మహిళలు మరియు బాలికల విజయాలను గుర్తించడానికి అంకితం చేయబడింది అని తెలిపారు. మహిళలు మరియు బాలికలకు హక్కులు. సమానత్వం. సాధికారత", లింగ సమానత్వాన్ని సాధించడానిక, మహిళలు మరియు బాలికలందరికీ సాధికారత కల్పించడానికి సమిష్టి చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుంది అని అన్నారు. మేము ఇప్పటికీ కొనసాగుతున్న సవాళ్లను అంగీకరిస్తూనే, లింగ సమానత్వం దిశగా సాధించిన పురోగతిని జరుపుకుంటాము అన్నారు. మేము ఈ రోజును స్మరించుకుంటూ, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు మా సంఘంలోని మహిళలు మరియు బాలికలకు సాధికారత కల్పించడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము అని తెలిపారు.ముఖ్యంగా ఈ కార్యక్రమంలో అంశాలు

ప్రముఖ మహిళా నాయకులను కలిగి ఉన్న "నాయకత్వంలో మహిళా సాధికారత"

ఈ మహత్తరమైన రోజును జరుపుకోవడానికి మరియు లింగ సమానత్వానికి మా నిబద్ధతను పునరుద్ఘాటించడంలో మాతో చేరాలని మేము అందరినీ ఆహ్వానిస్తున్నాము అన్నారు. ఈకార్యక్ర మంలో మహిళ డాక్టర్స్, నర్సు ల చేత కేక్ కట్ చేశారు. డాక్టర్ శశి కళ ( గైనకాలజిస్ట్), డాక్టర్ జ్యోత్స్న (ENT) , డాక్టర్ స్పందన, హెడ్ నర్స్ కుమారి, డిగ్రీ కళాశాల బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

### చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె. రత్న మాణిక్యం విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళ హక్కుల ఉద్యమ చరిత్రలో ఒక మలుపును సూచిస్తుంది. పునరుత్పత్తి హక్కులు, లింగ సమానత్వం, మహిళలపై హింస, దుర్విని యోగ నివారణ వంటి ముఖ్యమైన సమస్యలపై మహిళా శక్తి సంఘటితంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్. ఎం శేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళా ఒక మగాడి విజయం వెనుక ఒక తల్లి చెల్లి అక్క కూతురు ఇలా ఎవరో ఒక స్త్రీ మూర్తి ఉండే సమసమాజ స్థాపనలో ప్రధాన పాత్ర వహిస్తుందని తెలిపారు. చింతూరు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ శక్తివంతమైన స్త్రీమూర్తులు ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు.మహిళ సాధికారత సమన్వ యకర్త కె.శైలజ మాట్లాడుతూ అమ్మ స్థానంలో ఉండి తన జీవితాన్ని కుటుంబ సభ్యుల అభివృద్ధికి త్యాగం చెస్తుందన్నారు. కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ నూనె రమేష్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థలో ఒక బలమైన శక్తి తన కోసమే కాదు ఇతరుల కోసం కూడా నిలబడుతుంది, పోరాడు తుంది అని తెలిపారు.

ఈకార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకటరావు, డాక్టర్.వై.పద్మ, కె.శకుంతల, జి. సాయి కుమార్, యస్.అప్పనమ్మ, యం. నాగమోహనరావు, జి. హారతి, కె శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, రాజబాబు, బి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందివిద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నరసన్న కళ్యాణోత్సవాలు- బత్తుల
### - అన్నిశాఖల అధికారులు సమన్వయంతో సాగండి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణమహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సహకరించాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం బత్తుల నరసన్నను దర్శించుకుని, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో బత్తుల వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు సమన్వ యంతో నరసన్న చిరు కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిద్దామన్నారు. కళ్యాణ మహో త్సవాలకు ప్రభుత్వ, వ్యక్తిగతంగా పూర్తి సహాయ సహకా రాలు అందిస్తానన్నారు. కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అధి కారులు, ఎన్డీఏ నాయకులతో కళ్యాణ సేవా కమిటీ ఏర్పాటుచేద్దామన్నారు. నరసన్న కళ్యాణమహోత్సవాలు తిలకించడానికి సుదీర్ఘ ప్రాంతాలను నుంచి విచ్చేసే భక్తులకు రెడ్డి పంతులు సత్రంలో భోజనవసతి ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా నరసన్న భక్తుల సౌకర్యార్థ నిర్మించి, శంకుస్థాపనికి నోచుకోని సత్రాన్ని నేటినుంచి భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. భక్తులకు మంచినీరు, అన్న వితరణ, వైద్య సేవలు, పారిశుధ్యం, దేవుని కోనేరులో స్నానాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రథోత్సవంలో గత అపశృతులు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు, ఎంపీడీవో అశోక్ కుమార్, తాసిల్దార్ సుస్వాగతం, సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ గణేష్, అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, తనకాల నాగేశ్వరరావు, రొంగల శ్రీను, కటకం చలం, అడపా వీరబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే మహిళా సఫాయి కర్మచారులకు అభినందన సత్కారం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంతరాష్ట్రీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ది రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నందు రైల్వే మహిళా సఫాయి కర్మచారులకు అభినందన సత్కారం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా వారికి చీరలు,స్వీట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, స్టేషన్ మాష్టర్ యస్ యన్ రంగనాథ్,సిటిఐ చంద్రమౌళి,హెల్త్ ఇన్స్పెక్టరు రోహిత్, అడ్వైజర్ కమిటీ మెంబర్స్, పివి సుబ్రమణ్యం, బండి సత్య ప్రసాద్, ఎం కృష్ణమాచార్యులు, బి వి రామారావు, కారుమూరి సురేష్, పైబోయిన సురేంద్ర, తంగెళ్ళ శ్రీనివాస్,చింతపల్లి సతీష్,కాలకూరి శ్రీనివాస్, యానాపు ఏసు,వీరి యొక్క సేవలను కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఈ యొక్క కార్మికుల సేవాభావమే ముఖ్యమైనదిగా వారి సేవలను మరొక మారు మననం చేసుకోవడం జరిగినది.

### మార్చి 26న జరిగే పోలవరం నిర్వాసితుల
## మహా ధర్నాను జయప్రదం చేయండి : సిపిఎం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
పోలవరం నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించి, పునరావాసం,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని , స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని, తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న చింతూరు ఐటీడీఏ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ చింతూరు మండల కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా చింతూరు లో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో అమలు కావడం లేదని అన్నారు. లీడర్ సర్వే ద్వారా మొదటి ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసిన గ్రామాలకు స్ట్రక్చర్ వ్యాల్యూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లిస్తామని గ్రామసభల ద్వారా 2024 నవంబర్ నుండి నిర్వాసితులకు తెలియజేసిన ప్రభుత్వం ఇంతవరకు ఒక్క గ్రామానికి కూడా పరిహారం చెల్లించలేదని తెలియజేశారు. గ్రామసభల




ద్వారా తీసుకున్న వివరాలు సక్రమంగా జాబితాలు ప్రకటించే దాంట్లో లేకపోవడం, జాబితాలో లోపాలు ఉండటం, చింతూరు లాంటి గ్రామంలో చాలామందికి జాబితాలో పేర్లు నమోదు కాకపోవడం నిర్వాసితులను ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు. మరల మూడు నెలలు గడిస్తే వర్షాకాలం వరదలు వచ్చి నిర్వాసితులందరూ అనేక ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం మీద నిందలు వేస్తూ కాలం గడపడం కంటే, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఏ నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ 6 లు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేసే దాంట్లో నిర్లక్ష్యంగా ఉందని, గ్రామాల్లో మంచినీరు,రోడ్లు,విద్యుత్ తత్తర మౌలిక సమస్యలు పేరుకుపోతున్నాయని తెలియజేశారు. అనేకమంది ఫంక్షన్ పెట్టుకోవడానికి అర్హులు ఉన్న గత రెండు సంవత్సరాలుగా పెన్షన్ పెట్టుకొని అవకాశం లేకపోవడంతో అర్హులు నష్టపోతున్నారని అన్నారు. ఫిబ్రవరి పూర్తయిన ఏజెన్సీలో రెండో పంటగా భావించే తనికాకు ప్రూనింగ్ పనులు ప్రభుత్వం ఇంతవరకు చేయించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 26న జరిగే మహా ధర్నాను పోలవరం నిర్వాసితులు, ఇతర ప్రజలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, నాయకులు యర్రంశెట్టి శ్రీనివాస్,మల్లం. సుబ్బమ్మ,మొట్టమ్ రాజయ్య, పోడియం లక్ష్మణ్, మడకం. చిన్నయ్య, సవలం. కన్నయ్య, చింతా రాంబాబు, కారం. సుబ్బారావు, పట్రా రమేష్ ఇతరులు పాల్గొన్నారు.

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## ప్రపంచ మహిళా దినోత్సవం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారి చింతూరు డివిజన్ లో గణంగా ప్రపంచ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది.
ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుజ్జా సీతమ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. అలానే పీహెచ్ఈలలో దీర్ఘకాలికంగా సేవలందిస్తున్న ఉద్యోగులను విశేష సేవా పురస్కారంతో సన్మానించడం. సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పుల్లయ్య, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ మహిళలే సమాజానికి మాతృమూర్తులని, ఈ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ మండల అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజ నిర్మాణంలో తల్లిపాత్ర మహిళల పాత్ర అపురూపమైనదని మహిళలు నిర్దేశించిన విధంగానే సమాజం ప్రవర్తిస్తుందని ఆ పెట్టి పిల్లల సంరక్షణలో సమాజ నిర్మాణంలో మహిళలు బాధ్యత యువతమైన పాత్రను పోషించాలని, అలానే మహిళా ఆరోగ్య సంరక్షణ విషయంలో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి రాష్ట్ర చైర్మన్ రాజబాబు మాట్లాడుతూ ప్రతి తల్లి వైద్యశాలల్లోనే ప్రసవం జరిగేలా చూడాలని బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ మహిళా ఉద్యోగులు ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతంలో చాలా గొప్పగా వహిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి ఏ ఎస్ ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ సమాజంలోని పురుషులు అందరూ కూడా ప్రతి మహిళను అక్కగాను చెల్లిగానో తల్లిగానో చూడగలిగిన రోజు మహిళలకు సంపూర్ణ భద్రత రక్షణ అందజేయడం సాధ్యమవుతుందని మనందరి బాధ్యతని స్పష్టం చేశారు. ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ..మహిళా దినోత్సవం నిజంగా మహిళలది మాత్రమే కాదని, యావత్ సమాజం ఘనంగా నిర్వహిం చుకోగనదని, అందుకే ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈ కార్యక్రమానికి గణంగా నిర్వహించుకోవడానికి పూనుకున్నామని స్పష్టం చేశారు. సలహాదారులు మడివి నెహ్రూ మాట్లాడుతూ.. మన సమాజం ఏ స్థితికి చేరుకొని మహిళలు ఎంత స్వేచ్ఛగా సాధికారతతో మొనగలుగుతున్నారంటే పూలే




దంపతుల కృషితోపాటు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర చాలా గొప్పదని, ఈ కారణంగానే మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాఖపరమైన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేయాల్సిందిగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. అలానే గౌరవ అతిథిగా విచ్చేసిన చింతూరు ఎస్పై రమేష్ కి మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిందిగా వినతి పత్రం ఏ ఎస్ పి గారికి అందజేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 6 గంటలవరకు అట్టహాసంగా జరుపుకోన్నారు.
ఈ కార్యక్ర మంలో డివిజన్లోని 4 మండలాల్లోని అన్ని పీహెచ్సీలకు సంబంధించిన ఐజి ఆరోగ్య శాఖకు సంబంధించిన మహిళా ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

### శ్రీఅష్టలక్ష్మి యాగం నిర్వహణకై
## నిర్మిస్తున్న ప్రధాన యాగశాల

**యాగశాలను పరిశీలిస్తున్న స్వామీజీ , కమిటీ సభ్యులు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీఅష్టలక్ష్మి యాగం నిర్వహించే అమ్మవారి ఆశ్రమంలో నిర్మిస్తున్న ప్రధాన యాగశాలను శనివారం శ్రీఅష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు శ్రీపీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, కమిటీ సభ్యులు నక్కా భాస్కరరావు, గాదె మాధవరెడ్డి, గొంగడి వెంకట్రామిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఈ నెల 12 నుండి జరిగే శ్రీఅష్టలక్ష్మి అమ్మవారి యాగం కార్యక్రమాలను, ప్రజల్లోకి విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని కమిటీ సభ్యులకు సూచించారు. సుమారుగా 50 మంది వేద పండితులతో ప్రతిరోజు నిర్వహించే యాగ కార్యక్రమాలలో ప్రజలందరూ కూడా దంపతులుగా పాల్గొని అమ్మ వారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. అంతేకాకుండా వచ్చిన భక్తులకు అన్నదాన వసతి కార్యక్రమం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీఅష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకా చార్యులు పీతాంబరం రఘునాథచార్యులు , నక్కా భాస్కరరావు (రిటైర్డ్ డిఈ పంచాయతీ రాజ్), గాదె మాధవరెడ్డి (పట్టణ సంఘ సేవకుడు) , గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాకలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
### - తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**
మండలంలోని నెల్లిపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని మహిళలకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి పావల వడ్డీకి రుణాలు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. దీపం పథకం ప్రారంభించి రాష్ట్రంలో అమలు చేస్తోంది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు. ప్రపంచంలో ఒకరోజు మాకు కేటాయించడం చాలా సంతోషంగా



ఉందని తెలిపారు. రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు కూడా మహిళలపై అనేక ఆంక్షలు విధించకుండా స్వేచ్ఛగా వివిధ పనులను చేస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొమ్ము కొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి, చోడవరం ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణకుమారి, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పునుగుపాటి స్రవంతి, సర్పంచ్ కొర్స భద్రమ్మ, మాజీ ఎంపీపీ పండా రమాదేవి, బీసీ సెల్ మహిళ ఉపాధ్యక్షురాలు రూపాలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఊకె అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**అల్లూరి సీతరామరాజు జిల్లా, కూనవరం మండలలో గల యం. పి. పి. ఎస్. జగ్గవరం కాలనీ పాఠశాలలో మండల మహిళా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూనవరం ఎస్ . ఐ శ్రీలత హాజరై నారు. మహిళలందరు కలసి ఎస్. ఐ. గారితో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీ అభివృద్ధితోనే సమాజ మనుగడ, పురోగతి ఉంటుదని,ప్రపంచ అభివృద్ధి కూడా మహిళల అభివృద్ధితోనే ముడిపడి ఉందని, మహిళా సాధికారత అంటే మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని,మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని తెలిపారు. అనం తరం మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు పూర్తి అవుతున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని,నేటి పాలకుల పాలనలో మాత్రం మన భారత్ లింగ సమానత్వం లో 129 స్థానం లో అత్యంత బాధాకరమైన విషయం. ప్రతి రోజూ దేశంలో మహిళాలు లైంగిక దాడులు, రకరకాల వివక్షతకు, అణిచివేతకు గురవుతున్నారనీ, దేశ రాజధాని న్యూఢిల్లీ ఆత్యా చారాల రాజధానిగా వార్తల్లో నిలుస్తోందనీ,మహిళాలపై జరుగుతున్న క్రైమ్ రేటు పెరగుతుందని తెలిపారు.



సినీ వాయిస్ CINEMA



## ఎల్లి అవ్రామ్ అందాల ఆరబోత

ఎల్లి అవ్రామ్ నటి మాత్రమే కాదు. ఆమె ఫ్యాషన్‌లో కళాకారిణి. తనను తాను గాంభీర్యంతో ఎలా మోయాలో ఆమెకు తెలుసు. అది ఆమె నిలబడే విధానం కావచ్చు. అది ఆమె తనను తాను మోసుకెళ్ళే మార్గం కావచ్చు. ఎల్లి అవ్రామ్ ఉనికి సాధారణ వివరాలను కూడా అసాధారణమైనదిగా మారుస్తుంది. కొంతమంది ఆకట్టుకునేలా దుస్తులు ధరిస్తారు. ఆమె నిర్వచించటానికి దుస్తులు ధరిస్తుంది. ఎల్లి అవ్రామ్ నటి మాత్రమే కాదు. ఆమె ఫ్యాషన్‌లో కళాకారిణి. తనను తాను గాంభీర్యంతో ఎలా మోయాలో ఆమెకు తెలుసు. ఎల్లి అవ్రామ్ అని పిలువబడే ఎలిసబెట్ అవ్రామిడౌ గ్రాన్‌లండ్ స్వీడన్‌లో జన్మించారు. ఆమెకు గ్రీకు మూలాలు ఉన్నాయి. ఆమె భారతీయ చలనచిత్ర పరిశ్రమలో తన కెరీర్‌ను నిర్మించుకుంది. ఆమె ముంబైలో ప్రసిద్ధి చెందింది. కిస్ కిస్కో ప్యార్ కరూన్ అనే హిందీ చిత్రం ద్వారా ఆమె చాలా మందికి తెలుసు. మిక్కీ వైరస్‌తో ఆమె తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. మిక్కీ వైరస్ ఒక హిందీ కామెడీ థ్రిల్లర్. సౌరభ్ వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కంజురింగ్ కన్నప్పన్‌లో ఆమె నటన ఆమెకు మరింత ప్రజాదరణను తెచ్చిపెట్టింది. కంజురింగ్ కన్నప్పన్ తమిళ హార్రర్ చిత్రం. సెల్విన్ రాజ్ జేవియర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో సతీష్ మరియు రెజీనా కసాండ్రాతో సహా బలమైన తారాగణం ఉంది. ఆమె ఇటీవలి చిత్రం ఇలు ఇలు 1998. ఇది మరాఠీ రొమాంటిక్ డ్రామా. ఆమె ఇటీవల బీచ్ నుండి ఒక ఫోటోను షేర్ చేసింది. ఆమె బ్లూ టై-డై డ్రెస్ వేసుకుంది.

## పిచ్చేక్కిస్తున్న మేఘాశుక్ల



ఒక్కోసారి ఒక్కో ఫోటో మేఘా ఫ్యాషన్‌ని పునరాలోచించేలా చేస్తుంది. ఆమె ఎంపికల గురించి ఊహించదగినది ఏమీ లేదు, అయితే ప్రతి ఒక్కరు అది ఉద్దేశించినట్లుగా భావిస్తారు. ఆమె ఏదైనా ధరించినప్పుడు, అది కేవలం ట్రెండ్‌గా నిలిచిపోయి ప్రకటనగా మారడం ప్రారంభిస్తుంది. మేఘా శుక్లా తన సొంత ఫ్యాషన్ నియమాలను సెట్ చేసుకునే నటి. 2023లో విడుదలైన కథల్: ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీ చిత్రంలో ఆమె తన పాత్రకు ప్రసిద్ధి చెందింది. ఆమె అక్టోబర్ 26, 1995న జన్మించింది. ఆమె వయస్సు 28 సంవత్సరాలు. కథల్: ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీ కాకుండా, ఆమె ఇతర ప్రాజెక్టులలో నటించింది. ఆమె కెరీర్ ఇంకా ఎదుగుతోంది. తన ప్రతిభతో పలువురిని ఆకట్టుకుంది. తెరపై ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. కథల్: ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీ అనేది హిందీ భాషా వ్యంగ్య కామెడీ-డ్రామా చిత్రం. అశోక్ మిశ్రా స్క్రిప్ట్ రాశారు. యశోవర్ధన్ మిశ్రా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇది నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. బాలాజీ మోషన్ పిక్చర్స్ మరియు సిఖ్యా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో చాలా మంది ప్రతిభావంతులైన నటీనటులు నటిస్తున్నారు. సన్యా మల్హోత్రా ప్రధాన పాత్ర పోషించింది. ఈ చిత్రంలో అనంత్ వి జోషి, విజయ్ రాజ్, రాజ్‌పాల్ యాదవ్, బ్రిజేంద్ర కాలా, నేహా సరాఫ్ మరియు రఘుబీర్ యాదవ్ కూడా నటించారు. మేఘా శుక్లా ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక చిత్రాన్ని పంచుకున్నారు. ఆమె ఎరుపు మరియు తెలుపు దుస్తులు ధరించింది.

## పూరి రాసిన కథల్లో నలుగురు హీరోలు!

పూరి జగన్నాథ్ తదుపరి సినిమా ఏ హీరోతో చేస్తాడు? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పూరి వరుస ఫ్లాప్ ల్లో ఉన్నాడు. ఫాంలో ఉన్న హీరోలు ఛాన్స్ ఇవ్వడం కష్టం. అలాగే స్టార్ హీరోల నుంచి యంగ్ హీరోల వరకూ అంతా కూడా ఎవరి ప్రాజెక్ట్ లతో వారు బిజీగా ఉన్నారు. ఇలాంటి సమయంలో పూరికి అవకాశం అంటే మరింత కష్టమైన పనే. మ్యాచో స్టార్ గోపీచంద్ ని లైన్ లోకి తెస్తున్నట్లు వార్తలొచ్చాయి. గోలీమార్‌కి సీక్వెల్ సిద్ధం చేసినట్లు వినిపించింది. అలాగూ అఖిల్ కోసం పూరి వెయిట్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. మరి ఇందులో వాస్తవం తెలియాలి. అయితే తాజాగా పూరి గురించి మరో ఇంట్రెస్టింగ్ విషయం తెలిసింది. పూరి మొత్తం నాలుగు స్క్రిప్ట్ లు రెడీ చేసి పెట్టుకున్నట్లు రైటర్ కోన వెంకటే తెలిపారు. ఆ కథలేంటి? అన్నది కూడా తనకు తెలుసునన్నారు. వాటిలో ఒక మంచి కథను ఎంచమని కూడా పూరి చెప్పినట్లు వార్తలొస్తున్నాయి. అంటే పూరి సినిమా తీయడానికి రెడీగా ఉన్నాడు. పూరి ఉన్న ఫేజ్ లో స్టార్ హీరోలు ఎలాగూ దొరకరు. టైర్ 2 హీరోలు కూడా రిస్క్ తీసుకునే పరిస్థితి లేదు. పైగా వాళ్లంతా కూడా వేర్వేరు సినిమాలతో సినిమాలు చేస్తున్నారు. సక్సెస్ ల్లో ఎవరు ఉన్నారో చూసుకుని..వాళ్ల ట్రాక్ రికార్డు చెక్ చేసుకుని ముందుకెళ్తున్నారు. కాబట్టి టైర్ -2 హీరోలు పూరికి దొరకడం కష్టం. ఈ నేపథ్యంలో అఖిల్ ఆ ఛాన్స్ తీసుకుంటున్నట్లు ప్రచారంలో ఉంది. అఖిల్ కోసం పూరి ఓ మంచి మాస్ ఇమేజ్ ఉన్న స్టోరీ సిద్ధం చేసాడని వినిపిస్తుంది. పూరి హిట్ ఇస్తే ఎలా ఉంటుంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీ రికార్డులే తారుమారైపోతాయి. అంతటి ఘనాపాటి పూరి.





### విజయశాంతి - కళ్యాణ్ రామ్..

## హై వోల్టేజ్ వైబ్!

నందమూరి కళ్యాణ్ రామ్ మరోసారి మాస్ ఎమోషనల్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటి వరకు ఎన్నో వేరియేషన్లు ట్రై చేసిన కళ్యాణ్ రామ్, ఈసారి మరింత పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నందమూరి ఫ్యాన్స్‌లో భారీ అంచనాలను పెంచింది. అయితే ఈ సినిమా టైటిల్‌కు సంబంధించి ఎన్నో ఊహాగానాలు నడిచాయి. దేవ, రుద్ర టైటిల్ అంటూ గాసిప్స్ వచ్చాయి. కానీ లేటెస్ట్‌గా, ఉమెన్స్ డే సందర్భంగా మేకర్స్ అధికారికంగా టైటిల్ విషయంలో క్లారిటీ ఇచ్చారు. విజయశాంతి కీలక పాత్రలో నటించడం ప్రధాన హైలైట్ కానుంది. ఎన్నో యాక్షన్ రోల్స్ చేసిన విజయశాంతి, మరోసారి పవర్‌ఫుల్ ఆఫీసర్ పాత్రలో రీ ఎంట్రీ ఇవ్వబోతున్నారు. గతంలో చిరంజీవి, బాలకృష్ణ వంటి స్టార్ హీరోల సరసన యాక్షన్ ఫిల్డ్ రోల్స్ చేసిన ఆమె, కళ్యాణ్ రామ్‌తో కలిసి ఆడియన్స్‌ను ఎంతవరకు ఎంగేజ్ చేస్తుందో చూడాలి. మూవీ టైటిల్ రివీల్ పోస్టర్ మాత్రం ఊహించిన దానికన్నా ఎక్కువ హైప్ తీసుకొచ్చింది. పోస్టర్‌లో కళ్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ ఫైర్ బ్యాక్‌డ్రాప్‌లో అగ్రెసివ్ మోడ్‌లో నడుస్తూ కనిపిస్తున్నారు.

### చదువుతోనే మహిళలు

# ఆర్థికంగా స్థిరపడాలి

**ఎక్కడైతే స్త్రీ పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు**

**డాక్టర్ టి.కే విశ్వేశ్వర్ రెడ్డి,తేతలి సత్య సౌందర్య.. ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు**

**కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు .. బహుమతులు పంపిణీ**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ క్రికెట్ గ్రౌండ్ నందు రాజమహేంద్రి మహిళ జూనియర్, డిగ్రీ, పీ.జీ. కళాశాల వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ మహిళలు స్వావలంబనతో స్థిరపడాలని అప్పుడే వారు ఆర్థికంగా నిలదొక్కుకున్న నాడే వారి కుటుంబాన్ని సరైన స్థితిలో నడపగలరని, పూర్వకాలంలో మహిళలకు చదువు అనేది అందని ద్రాక్ష లాగా ఉండే కాలంలో సావిత్రిబాయి పూలే అనే మహిళ ఆడవారికి విద్యను అందించాలని సేవా భావంతో పలు స్కూల్లు ప్రారంభించి ఆడవారికి ప్రత్యేకంగా విద్యను అందించే వారిని, అలాగే పూర్వపు రోజుల్లో చిన్నప్పుడే మహిళలకు వివాహాలు చేసేవారిని ఆ కాలంలో మన యుగపురుషుడు అయినటువంటి కందుకూరి వీరేశలింగం పంతులు చిన్నతనంలోని భక్తులు పోగొట్టుకున్న మహిళకు వితౌత్ వివాహాలు చేసి వారు ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో వారికి ఉన్నత స్థానం కల్పించే వారిని అన్నారు. ఇప్పుడు విద్యార్థులుగా ఉన్న మహిళలు బాగా చదువుకొని ఉన్నత స్థితిని పొంది ఉన్నత ఉద్యోగాలు సంపాదించినప్పుడే జీవితంలో నిలదొక్కగలరని అన్నారు. కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు ఎప్పటినుంచో పెద్దపీట వేశారని ఎక్కడైతే స్త్రీ పూజింపబడుతుందో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెబుతూ



భారతదేశ స్త్రీలు పురుషులు పాశ్చాత్య సంస్కృతిని అలవర్చుకోవడం వల్ల ఈ మార్పు ఇంటి నుంచి అమ్మ నుంచే మొదలవుతుందని తద్వారా సమాజంలో దేశంలో మార్పు వస్తుందని చెప్పారు. రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఓర్పు, సహనం మహిళలకు చాలా ముఖ్యమని అవి రెండు అలవర్చుకుంటే మహిళలు ఎవరైనా ఏదైనా సాధించగలరని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య గారిని శాలువా కప్పి, మెమెంటో ఇచ్చి, పూలమాలతో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, చైర్మన్ విశ్వేశ్వరరెడ్డి లు సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి నెగ్గిన విద్యార్థినులకు చైర్మన్ విశ్వేశ్వర రెడ్డి, డైరెక్టర్ తేతల సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కే.ఎస్. ప్రసాద్‌ల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మహిళల గురించి పాడిన పాటలు సబికులను ఆకట్టుకున్నాయి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com